

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 164 | ది.31-8-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

● 27 మంది మున్సిపల్ కమిషనర్లు బదిలీ

**అమరావతి,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 27 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటికే సమర్ధవంతమైన పాలన సాగించేందుకు ప్రభుత్వం చాలా శాఖల్లో బదిలీలు చేపట్టింది. పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాటు పలువురు ఉద్యోగులను సైతం బదిలీలు చేసింది. తాజాగా మున్సిపల్ శాఖలో బదిలీలు చేపట్టింది. మొత్తం 27 మంది మున్సిపల్ కమిషనర్లను తాజాగా బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# జస్టిస్ బి.శ్యామ్ సుందర్ సేవలు స్ఫూర్తిదాయకం..

## హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్.





**అమరావతి,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా జస్టిస్ బి.శ్యామ్ సుందర్ ఎన్నో సమగ్రమైన(కాంప్రెహెన్సివ్)కేసులను పరిష్కరించారని ఆయన అందించిన సేవలను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రత్యేకంగా కొనియాడారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా సేవలందించిన జస్టిస్ శ్యామ్ సుందర్ ఆదివారం పదవీ విరమణ చేయనున్న సందర్భంగా శుక్రవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ఫుల్ కోర్టు ఆధ్వర్యంలో వీడ్కోలు కార్య క్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో న్యాయ వాదుల కుటుంబంలో జన్మించిన జస్టిస్ శ్యామ్ సుందర్ పాఠశాల విద్యను అక్కడే పూర్తి చేయగా గ్రాడ్యుయేషను ను ఎస్వీ విశ్వవిద్యాల యంలోను, న్యాయవాద డిగ్రీని కర్నాటక గుల్బర్గాలో పూర్తి చేసి 1986లో న్యాయవాదిగా నమోదై వృత్తి జీవనాన్ని మొదలు పెట్టార న్నారు.మున్సిఫ్ మెజిస్ట్రేట్ గా,జిల్లా న్యాయమూర్తిగా పలు జిల్లాల్లో పని చేయడంతో పాటు విజయవాడ మెట్రోపాలిటన్ న్యాయమూర్తిగాను సేవలందించారని తెలిపారు.అదే విధంగా 2022 నుండి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ శ్యామ్ సుందర్ సేవలందిస్తున్నారని చీఫ్ జస్టిస్ ఠాకూర్ చెప్పారు.జస్టిస్ శ్యామ్ సుందర్ ఉన్నతమైన నైతిక విలువలు, ఇంటిగ్రిటీని పాటిస్తూ న్యాయ వ్యవస్థలో మంచి సేవలందించారని ముఖ్యంగా ఆయన అనేక కాంప్రెహెన్సివ్ కేసులను పరిష్కరించారని గుర్తు చేశారు.లైబ్రరీ,ఇతర కమిటీల చైర్మన్ గా కూడా ఎన్నో ప్రసంశనీయ మైన సేవలు అందించారని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పేర్కొన్నారు. పదవీ విరమణ చేయనున్న జస్టిస్ బి.శ్యామ్ సుందర్ మాట్లాడుతూ దేశంలో ఏహైకోర్టుకు లేని విశిష్టత ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఉందని అదేమంటే ఉమ్మడి మద్రాసు హైకోర్టుగా ఆతదుపరి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుగా విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ హైకోర్టుగా ప్రస్తుతం సేవలందించడం జరుగుతోందని పేర్కొన్నారు.అనంతపురం జిల్లాకు చెందిన తాను 1986లో న్యాయవాదిగా వృత్తి జీవితాన్ని మొదలుపెట్టి అంచెలంచెలుగా ఈస్థాయికి చేరుకునేందుకు పూర్తి తోడ్పాటును అందించిన తన తల్లిదండ్రులకు,కుటుంబ సభ్యులకు, ప్రధాన న్యాయమూర్తి,సహచర న్యాయమూర్తులు,న్యాయ వాదులకు ప్రతి ఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.హైకోర్టు న్యాయమూర్తిగా కొలీజియం సిఫార్సు చేయడంలో కృషి చేసిన పూర్వపు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రస్తుత సర్వోన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాకు ఎల్లవేళలా కృతజ్ఞుడనై ఉంటానని పేర్కొన్నారు.మానవాళికి న్యాయం చేరువ కావడం అనేది వారి కనీస హక్కు అని ఆదిశగా తన కెరీర్ లో పూర్తి స్థాయిలో కృషి చేయడం జరిగిందని జస్టిస్ శ్యామ్ సుందర్ ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు.అదే విధంగా ప్రజలకు సకాలంలో న్యాయ సేవలు అందించడం కూడా ముఖ్యమని అన్నారు.రెండేళ్ళుగా న్యాయమూర్తిగా సేవలు అందించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు జస్టిస్ శ్యామ్ సుందర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్,ఎపి హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు చిదంబరం,ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి,పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మీ నారాయణ,డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పి.పొన్నారావులు మాట్లాడుతూ జస్టిస్ శ్యామ్ సుందర్ న్యాయవ్యవస్థకు అందించిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు పాల్గొనగా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వై.లక్ష్మణ రావు,అదనపు అడ్వకేట్ జనరల్ సాంబశివ ప్రతాప్,పలువురు రిజిస్ట్రార్లు, న్యాయాధికారులు, పలువురు బార్ అసోసియేషన్,బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషోద్యమవేత్త వెంకయ్య నాయుడు

● కలమళ్ల గ్రామాన్ని ఆయన సందర్శించడం మహాభాగ్యం ● ఆ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి ● తెలుగు భాషా పండితులు, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు



**విజయవాడ,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు భాషకు స్ఫూర్తిదాయకమైన వైఎస్సార్ కడప జిల్లా ఎర్రగుండ్ల మండలం కలమళ్ల గ్రామాన్ని తెలుగు భాషోద్యమవేత్త, మాజీ ఉప రాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు సందర్శించడంతో మహా ప్రాచుర్యంలోకి వచ్చినట్లయిందని తెలుగు భాషా పండితులు, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు అన్నారు. క్రీ.శ.575లోనే రేనాటి చోళరాజ వంశానికి చెందిన ఎరికల్ ముత్తురాజు ధనుంజయుడు తెలుగు శాసనాన్ని వేయించటమే కాకుండా తెలుగును అధికార భాషగా అమలు చేశారని ఆయన గుర్తుచేశారు. విద్యార్థి దశ నుంచే వెంకయ్య నాయుడు మాతృభాష తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తూ, తెలుగు అధ్యయన కేంద్రాన్ని మైసూరు నుంచి నెల్లూరు స్వర్ణ భారతి ట్రస్ట్ కు తరలింపజేశారని నిమ్మరాజు ప్రస్తుతించారు. ప్రాచీన శాసన ఆధారాలతో "తెలుగు భాషకు ఆద్యులు – తెనుగోళ్ళు" పేరిట తొలి తెలుగు శాసనం ఏర్పాటు పూర్వాపరాలపై "తొలి తెలుగు దివ్వె" సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పి.వి.ఎల్.ఎన్.రాజు (అబ్బు), అధ్యక్షురాలు శ్రీమతి పిల్లి లక్ష్మీతులసి రాసిన గ్రంథాన్ని ఏడాది క్రితం వెంకయ్య నాయుడును కలిసి అందజేసి, ఆ గ్రామ ప్రాశస్త్యాన్ని వివ రించడం జరిగిందన్నారు. శ్రీ గోరంట్ల వెంకన్న సంస్కృత కళాశాలలో ఐదేళ్ల పాటు భాషా ప్రవీణ, ఆపై పండిట్ శిక్షణ పొందిన తనకు తెలుగు భాష పట్ల అపార గౌరవం వుందని నిమ్మరాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు. సాధారణంగా నేడు తెలుగు భాష అంటే రాజరాజ నరేంద్రుడు, ఆదికవి నన్నయ్య (11వ శతాబ్ది), నన్నెచోడుడు (12వ శతాబ్ది), శ్రీనాథుడు (13వ శతాబ్ది), శ్రీకృష్ణదేవరాయలు (16వ శతాబ్ది), గిడుగు రామమూర్తి పంతులు (20వ శతాబ్ది) గుర్తుకు వస్తారని నిమ్మరాజు వివరించారు. తొట్టతొలి తెలుగు శాసనాన్ని గుర్తించిన భారత పురాతత్వ సర్వేక్షణ (ఎపిగ్రాఫి) శాఖ వారికి, పరిశోధకులకు, చరిత్రకారులకు, సంరక్షణ చేపట్టిన కలమల్ల కాపురస్తులకు అక్కడే తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించాలని గౌరవనీయ కడప జిల్లా కలెక్టర్ గారు సంకల్పించడం, మాజీ ఉప రాష్ట్రపతి గారిని ఆహ్వా నించడం, వైభవంగా, వేడుకగా కలమల్ల తెలుగు శాసనం ప్రాచీనతను, ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి చాటటడం నిజంగా అబ్బురమైనదన్నారు. నభూతో నభవిష్యతి అయినది కలెక్టర్ గారికే సుసాధ్యమైనదని పేర్కొన్నారు. కలెక్టర్ గారికి కలమల్ల సాక్షిగా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు, నమస్సుమాంజలులు తెలిపారు. ఎందరో మహానుభావులు ఈ తెలుగు భాషా యజ్ఞంలో పాల్గొన్నారనీ, వారందరికీ హృదయపూర్వక శుభాభినందనలు, నీరాజనాలు తెలుపుతూ, ఇందుకు సహకరించిన ఇంటాక్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు ప్రకటించారు.

# ఉచిత ఇసుక అమలులో జిల్లా కలెక్టర్లు రోజువారీ సమీక్షించండి

● గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా



**అమరావతి, ఆగష్టు 30 (వార్తాప్రభ) :** ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్లు ఉచిత ఇసుక పంపిణీ విషయంలో రోజువారీ సమీక్షలతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. వర్షాకాలం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే, తరువాతి కాలంలో ఇసుక లభ్యత పెరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు ఆదేశాలతో శుక్రవారం జిల్లా కలెక్టర్లతో అమలులో ఉన్న ఉచిత ఇసుక విధానం, Sept 11 తేదీ నుండి రానున్న నూతన విధానంలపై సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గనుల శాఖ సంచాలకులు ప్రవీణ్ కుమర్ ఇబ్రహింపట్నం కమీషనరేట్ నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి కమాండ్ కంట్రోల్ సెంటర్ తరహాలోనే జిల్లా స్థాయిలో కూడా జిల్లా స్థాయి కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని మీనా అదేశించారు. కలెక్టర్లు ఎటువంటి రాజకీయ వత్తిడులకు లోనుకావలసిన అవసరం లేదని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చాలా స్పష్టంగా చెప్పారని. పట్టా భూముల నుండి ఇసుక సేకరణకు త్వరలోనే జిఓ ఇవ్వనున్నామని, రవాణ చార్జీలు మినహాయించి రాష్ట్ర వ్యాప్తంగా ఏకీకృత ధర అమలులో ఉండేలా ప్రయత్నిస్తున్నామన్నారు.

# బాలికల హాస్టల్ లో రహస్య కెమెరాలు.. విద్యార్థుల ఆందోళన..

● ఘటనపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సీరియస్.. విచారణకు ఆదేశాలు..
● ఉధృతంగా విద్యార్థుల ఆందోళన.. ఎస్పీ ప్రకటనపై మిన్నంటిన విద్యార్థుల ఆగ్రహం..
● ఆందోళన విరమించిన గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ విద్యార్థినీలు.. ● ప్రతి 3 గంటలకు ఒకసారి రిపోర్ట్ చేయాలని సీఎం ఆదేశం.. :





**గుడివాడ,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు లోని ఇంజినీరింగ్ కళాశాలలో సీక్రెట్ కెమెరాలు ఉన్నాయనే ఆరోపణ అంశంపై సీఎం చంద్రబాబు విచారణకు ఆదేశించారు. అలాగే హాస్టల్‌లో రహస్య కెమెరాలు ఉన్నాయనే విద్యార్థినుల ఆందోళనపై విచారణ జరపాలని ఆదేశించారు. తక్షణమే జిల్లా మంత్రి కొల్లు రవీంద్రతో పాటు జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఘటనా స్థలానికి వెళ్లాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మేరకు తెదేపా తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేసింది. ఈ క్రమంలో గుడ్లవల్లేరులోని ఇంజినీరింగ్ కళాశాలలో సీక్రెట్ కెమెరాల ఘటనపై విచారణ ప్రారంభమైంది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ గంగాధర్‌రావు కళాశాల వసతిగృహానికి వెళ్లారు. విద్యార్థినులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. అంతకు ముందు కలెక్టర్, ఎస్పీ కార్లను అడ్డుకునే ప్రయత్నం చేశారు.

**అసలేం జరిగిందంటే...** గుడ్లవల్లేరు: కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులోని ఇంజినీరింగ్ కళాశాలలో సీక్రెట్ కెమెరాల కలకలం రేగింది. కళాశాలలో గురువారం అర్ధరాత్రి దాటాక విద్యార్థినులు ఆందోళన చేపట్టారు. బాలికల హాస్టల్ వాష్రూమ్ సీక్రెట్ కెమెరాలు పెట్టారని వారు ఆరోపిస్తున్నారు. తెల్లవారుజామున 3.30 గంటల వరకు హైడ్రామా కొనసాగింది. వీడియోలు విక్రయిస్తున్నాడంటూ బీటెక్ విద్యార్థిపై సహచర విద్యార్థులు దాడికి యత్నించారు. విషయం తెలుసుకుని పోలీసులు కళాశాల హాస్టల్‌కు చేరుకున్నారు. పోలీసులను విద్యార్థులను అదుపు చేశారు. అనంతరం ఫైనల్ ఇయర్ విద్యార్థి విజయ్‌ని ప్రశ్నించారు. అతడి ల్యాప్టాప్, సెల్ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. కెమెరా ఏర్పాటులో విజయ్కు మరో విద్యార్థిని సహకరిస్తోందంటూ పలువురు ఆరోపిస్తున్నారు. బాలికల హాస్టళ్లలో హిడెన్ కెమెరా గుర్తించారంటూ 'ఎక్స్' వేదికగా విద్యార్థుల పోస్టులు పెట్టారు. వారం క్రితమే ఘటన వెలుగు చూసినా యాజమాన్యం పట్టించుకోవడంలేదని చెబుతున్నారు.

**సీక్రెట్ కెమెరాల ఘటన బాధ్యులపై కఠిన చర్యలు : ఎస్పీ..** జిల్లా పోలీసు అధికారి ఆర్. గంగాధర్‌రావు మాట్లాడుతూ గుడ్లవల్లేరు శేషాద్రి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన సంఘటనపై ఒక ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేశామని వెల్లడించారు. గుడివాడ క్రైమ్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఈ. రమణమ్మను ప్రత్యేక అధికారిగా నియమించామన్నారు. ఆమెతో పాటు సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఐటీ కోర్ ఎస్సై మాధురి, కమ్యూనికేషన్ పోలీస్ సిబ్బంది నలుగురు తో కలిపి ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామన్నారు. ఈ విచారణ శాస్త్రీయబద్ధంగా, పారదర్శకంగా జరుగుతుందన్నారు. దాంట్లో ఏ చిన్న మెటీరియల్ గాని ఏ వీడియో గాని ఉన్న యెడల దాన్ని గమనించి బాధ్యులైన వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అవి ఎంత తీవ్రంగా చర్యలు ఉంటాయంటే అలాంటి పనులు ఇకమీదట ఎవరు చేయడానికి సాహసించకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇక్కడున్న పరిస్థితుల దృష్ట్యా పోలీసు యంత్రాంగానికి కొంత వెసులుబాటు కల్పిస్తే అన్ని విధాల పరిశీలించి వాస్తవాలు వెలికి తీస్తామన్నారు.

**ఈ ఘటనపై విచారణకు ఆదేశించాం: మంత్రి నారా లోకేశ్ ..** గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థినుల హాస్టల్‌లోని వాష్ రూమ్స్‌లో రహస్య కెమెరాలు పెట్టిన ఘటనపై విద్య, ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ సీరియస్ అయ్యారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ కళాశాలలో అర్ధరాత్రి విద్యార్థినుల ఆందోళనపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రహస్య కెమెరాల ఆరోపణలపై విచారణకు ఆదేశాలు జారీ చేశారు. విచారణలో తప్పు చేశారని తేలితే దోషులు, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఇటువంటి ఘటనలు కాలేజీల్లో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కళాశాలల్లో ర్యాగింగ్, వేధింపులు లేకుండా యాజమాన్యాలు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

**గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో కొనసాగుతున్న విద్యార్థులు ఆందోళన.. :** మంత్రి రవీంద్ర, కలెక్టర్ బాలాజీ, ఎస్పీ గంగాధర్ రావు, ఎమ్మెల్యేలు ఎంత చెప్పినా ససే మీరా అంటున్న విద్యార్థులు. ధర్నా చేస్తున్న విద్యార్థులతో కలిసి కూర్చొని సర్ది చెప్పేందుకు ప్రయత్నిస్తున్న మంత్రి రవీంద్ర.. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఈ విషయం చాలా తీవ్రంగా పరిగణిస్తున్నారని, బాధ్యులైన వారు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. కళాశాల విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి సంరక్షణ కల్పిస్తామని, అందులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుంది అన్నారు. ఈ సంఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వసతి గృహం వార్డెన్ గాని, కళాశాల యాజమాన్యం పైన గాని క్రమశిక్షణ చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఆడబిడ్డలపై అకృత్యాలకు పాల్పడే ఎవరినైనా సరే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, మరలా ఇటువంటి సంఘటనలు జరగకుండా భయపడే విధంగా చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి ఈ సందర్భంగా విద్యార్థులకు హామీ ఇచ్చారు.

**ప్రతి 3 గంటలకు ఒకసారి రిపోర్ట్ చేయాలని సీఎం ఆదేశం.. :** గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజిలో రహస్య కెమెరాలు పెట్టారనే అంశంపై జరుగుతున్న విచారణను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మన ఇంట్లో ఆడబిడ్డలకు కష్టం వస్తే ఎలా స్పందిస్తామో... అంతే సీరియస్ గా స్పందించి నిజాలు నిగ్గు తేల్చాలన్నారు. విద్యార్థుల ఫిర్యాదును యాజమాన్యం నిర్లక్ష్యం చేసిందనే ఆరోపణపైనా ప్రత్యేకంగా విచారణ జరపాలన్నారు. కాలేజీ యాజమాన్యం, అధికారుల అలసత్వం ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులు ఎవరూ అధైర్య పడొద్దని, తల్లిదండ్రులు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఘటనపై విచారణకు సంబంధించి ప్రతి 3 గంటలకు ఒకసారి తనకు రిపోర్ట్ చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

# ప్రతీ ఒక్కరూ తమ తల్లితండ్రుల పేరుమీద మొక్కలు నాటాలి

● నాటిన మొక్కలు వృక్షాలు అయ్యేవరకు తల్లితండ్రుల్లా సంరక్షించాలి ● నూజివీడులో మినీ జూ, ఎకో టూరిజం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాం ● రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి





**నూజివీడు /ఏలూరు, ఆగష్టు 30 (వార్తాప్రభ) :** ప్రతీ ఒక్కరూ తమ తల్లితండ్రుల పేరుమీద రెండు మొక్కలు నాటాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి పిలుపునిచ్చారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా నూజివీడు మండలం బత్తులవారిగూడెం లోని నగరవనం లో శుక్రవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు తో కలిసి మంత్రి మొక్కలు నాటారు. అనంతరం జరిగిన వనమహోత్సవ కార్యక్రమాన్ని జ్యోతిని వెలిగించి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి పార్థసారథి ముఖ్యఅతిధిగా పాల్గొంటూ తల్లితండ్రులు మనకి జన్మనిస్తే చెట్లు మనం బ్రతికేందుకు ప్రాణవాయువును ఇస్తున్నాయని, ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ తల్లితండ్రుల పేరుమీద రెండు మొక్కలను నాటడంతో పాటు మన తల్లితండ్రులను ఎంత ఆదరణగా చూసి సంరక్షించుకుంటామో అదేవిధంగా నాటిన మొక్కలను వృక్షాలు అయ్యేవరకు పరిరక్షించాలన్నారు. భారతదేశం ఒక పుణ్య భూమి అని, కొండలు, అడవులు, నదులతో పాటు దేశంలో ఎన్నో సహజ వనరులు ఉన్నాయన్నారు. దేశంలో అటవీ ప్రాంతాలలో ఔషధ విలువలు కలిగిన వృక్షాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఔషధ విలువలు కలిగిన చెట్ల వేర్లతో భయంకరమైన కేన్సర్ వంటి వ్యాధులను కూడా నయం చేయవచ్చన్నారు. ప్రకృతి నుండి మనకు సహజంగా లభించే పళ్ళు, ఫలాలు వంటి వాటిని సద్వినియోగం చేసుకుంటే అనారోగ్య పరిస్థితులు దరిచేరవన్నారు. అడవుల పెంచడం, పర్యావరణ పరిరక్షణ, సహజవనరులను వినియోగం పై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.

**నూజివీడు లో మినీ జంతుప్రదర్శన శాల, ఎకో టూరిజం..** నూజివీడు లో మినీ జూ (జంతుప్రదర్శనశాల) ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపమని మంత్రి పార్థసారథి చెప్పారు. నూజివీడు నియోజకవర్గంలో అటవీ ప్రాంతం ఎక్కువగా ఉందని, ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని, ఈ ప్రాంతంలో చెట్లను మరింత పెంచి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా ఎకో టూరిజం ను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా నగరవనంలో కూడా ప్రజలు పిల్లలతో వచ్చి సరదాగా గడిపే వాతావరణం ఏర్పాటుచేయాలన్నారు. ఇందుకు అవసరమైన నిధులను కార్పొరేట్ సామాజిక బాధ్యత గా పలు పారిశ్రామిక సంస్థలు వారు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని, ఈ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. నూజివీడు నియోజకవర్గంలోని అటవీ భూములకు సరైన సరిహద్దులు లేని కారణంగా అటవీ శాఖాధికారులకు, రైతులకు తరచూ తగాదాలు ఏర్పడుతున్నాయని, అధికారులు వెంటనే అటవీ ప్రాంతానికి ఖచ్చితమైన సరిహద్దులు నిర్ణయించి కంచెలు వేయాలని మంత్రి సూచించారు. ఆర్ ఐ ఎఫ్ ఆర్ భూములలో సంబంధిత రైతులు బోర్లు వేసుకునేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రి అధికారులను కోరారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో వనం-మనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఒక్కరోజే లక్ష మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. ప్రస్తుత వర్షాకాలం మొక్కలు నాటేందుకు సరైన సమయమని, కార్తీక మాసంలోగా ప్రకృతి పిలుస్తోంది కార్యక్రమం ద్వారా జిల్లాలో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పర్యావరణ సమతుల్యత లేని కారణంగా ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణంలో తీవ్ర మార్పులు సంభవిస్తున్నాయని, పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకుని వారి తల్లి పేరుతో చెట్టును నాటి, అది వృక్షం అయ్యేవరకు పరిరక్షించాలన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మహాయజ్ఞమని, దీనిలో ప్రతీ ఒక్కరూ పాలుపంచుకుని భవిష్యత్తు తరాలకు మంచి పర్యావరణాన్ని అందిద్దామన్నారు. గత ప్రభుత్వం చెట్లు నరకడమే పనిగా పెట్టుకున్నారని, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు వన మహోత్సవం పేరుతో ఊరూరా వనాలు పెంచుతున్నారన్నారు. జిల్లా అటవీ శాఖాధికారి రవీంద్ర దామా మాట్లాడుతూ జిల్లాలో 1. 40 హెక్టార్లలో అటవీ ప్రాంతం ఉందన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం 10 లక్షల మొక్కల పెంపకాన్ని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. శుక్రవారం ఒక్కరోజే లక్ష మొక్కలు నాటుతున్నామన్నారు. జిల్లాలో 3 పులులు గుర్తించామని, పాపికొండలులో "పులుల అభయారణ్యం" ఏర్పాటుచేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. జిల్లాలో నూజివీడు, ఉంగుటూరుమండలం ప్రకాశరావుపాలెం, చింతలపూడి లలో నగర వనాలు ఉన్నాయని డీఎఫ్ ఓ చెప్పారు. ఈ సందర్భంగా వన మహోత్సవంపై ముద్రించిన గోడ పత్రికను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా అధికారులకు, ప్రజలకు, విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం మంత్రికి, ముఖ్యఅతిదులకు కొల్లేరు పక్షులతో ముద్రించిన జ్ఞాపికలను బహూకరించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని, మొక్కలను నాటి సంరక్షిస్తామని సభికులచే మంత్రి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు ఆర్డీఓ వై. భవానీశంకరి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాష, ఉద్యానవనాలు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్, డీపీవో తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, డ్వామా పీడీ పి . రాము, సర్పంచ్ లక్ష్మీకాంతమ్మ, స్థానిక నాయకులు బర్మా ఫణి బాబు, ప్రభృతులు పాల్గొన్నారు.

## వార్తాప్రభ - పంచాంగం

**31-8-2024 శనివారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, శ్రావణమాసం, కృష్ణపక్షం.
ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : త్రయోదశి 3.41 వరకు
నక్షత్రం : పుష్యమి 7.39 వరకు
వర్జ్యం : 1.50 నుండి 3.23 వరకు
దుర్ముహూర్తం : 12.48 నుండి 2.31 వరకు
రాహుకాలం : 9.09 నుండి 10.43 వరకు
మంచి సమయం : లేదు
సూర్యోదయం : 5.50కి
సూర్యాస్తమయం : 6.18కి

# టైమ్స్ ఆఫ్ ఇండియా బిజినెస్ అవార్డ్స్ అందుకున్న నూజివీడుకు చెందిన ప్రముఖ బిల్డర్ బండి పవన్..





**నూజివీడు,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** నూజివీడు పట్టణానికి చెందిన ప్రముఖ బిల్డర్ బండి పవన్ మేనేజింగ్ పార్ట్నర్ గా ఉంటున్న PVR గ్రూప్స్ మరియు PVR టౌన్ షిప్స్ టైమ్స్ ఆఫ్ ఇండియా బిజినెస్ అవార్డ్స్ లో అవార్డులను కైవసం చేసుకున్నాయి.. టైమ్స్ ఆఫ్ ఇండియా బెస్ట్ లేఔట్స్ కు గాను పివిఆర్ టౌన్ షిప్ కు, బెస్ట్ మెగా గేటెడ్ కమ్యూనిటీస్ కి పివిఆర్ గ్రూప్స్ కు అవార్డులు దక్కాయి.. ఈ సందర్భంగా టైమ్స్ ఆఫ్ ఇండియా బిజినెస్ అవార్డులను పివిఆర్ టౌన్ షిప్స్ నుండి బండి పవన్, బండి రాజేష్ అందుకోగ పివిఆర్ గ్రూప్స్ నుండి దాసరి రాంబాబు, తుమ్మల వంశి మినిస్టర్ టీజీ భరత్, ప్రముఖ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా అందుకున్నారు.. ఈ సందర్భంగా నూజివీడు పట్టణానికి చెందిన బండి పవన్ ను ప్రముఖులు సామాజికవేత్తలు అభినందిస్తూ వారు చేస్తున్న వృత్తిలో మరింత ముందుకు వెళ్లి నూజివీడు కీర్తి ప్రతిష్టలను దేశవ్యాప్తంగా తెలిసేలా ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలియజేశారు..

# పేదల కోసం పుట్టినది తెలుగు దేశం పార్టీ

● రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఏసుదాసు



**కాకినాడ,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** 1983లో రాష్ట్రంలో ఉన్న బీద, బలహీన, బడుగు వర్గాల కోసం స్వర్గీయ ఎన్ టి. రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని రాష్ట్ర టిడిపి కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు తెలిపారు.శుక్రవారం ఉదయం పార్టీ కార్యాలయంలో విలేకరులతో ముచ్చటిస్తూ పై వ్యాఖ్యలు చేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఓ నిర్మాణాత్మకమైన, నిర్ణయాత్మకమైన పార్టీగా అభివృద్ధి చెందిదని ఏసు దాసు తెలిపారు. గత 43 సంవత్సరాలుగా పార్టీ అనేక కష్ట సమయాలు దాటుకుని ముందుకు వెళుతోందని స్పష్టం చేశారు.ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం అంటూ స్వర్గీయ ఎన్టీఆర్ ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ పేదల పక్షాన నిలబడుతూ అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ముందుకు వెళుతోంది అని తెలిపారు.స్వర్గీయ ఎన్టీఆర్ పేదవాడి కోసం కిలో రెండు రూపాయలకు బియ్యం,పక్కా ఇల్లు నిర్మాణం, జనతా వస్త్రాలు పంపిణీ సంక్షేమ పథకాలు చేపట్టారని గుర్తు చేశారు. అలాగే చంద్రబాబు నాయుడు కూడా రాష్ట్ర అభివృద్ధికి విజన్ 2020 పేరుతో అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజలలో మన్ననలు పొందారని దాస్ తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాలక పార్టీ చేస్తున్న తప్పులకు వ్యతిరేకంగా పోరాడి ప్రజల తరఫున అండగా నిలిచిన పార్టీ టిడిపి అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నిరంతరము బడుగు, బలహీన,బడుగు వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతుందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో ఓవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నామని దాసు స్పష్టం చేశారు.గతంలో స్వర్గీయ ఎన్ టి ఆర్ పెట్టిన పథకాలతో పాటు అన్నా క్యాంటీన్లు,విద్య, వైద్య ఆరోగ్యం, వంటి సంక్షేమ పథకాలు,పక్కా రోడ్లు,తాగునీరు,సాగునీరు, పరిశ్రమలు ఏర్పాటు వంటి అనేక విషయాలు పట్ల అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఏసుదాసు తెలిపారు. ఐటీ రంగాన్ని దేశంలో సముచిత స్థానం కల్పించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని తెలిపారు.వైఎస్. జగన్ మోహన్ రెడ్డి పాలనా కాలంలో రాష్ట్రం 20 సంవత్సరాలు ఆర్థికంగా వెనక్కి పోయిందని ఆ లోటు మళ్లీ తీర్చవలసిన బాధ్యత తెలుగు దేశం ప్రభుత్వంపై ఉందని ఏసుదాసు స్పష్టం చేశారు.

# ఘనంగా కొనసాగుతున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

● నాల్గవ రోజు శ్రీకృష్ణ భక్తి పాటలకు భరత నాట్య నృత్య రూపకం





**విజయవాడ,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** త్రైత సిద్ధాంతం - ప్రబోధ సేవా సమితి - ఇందూ జ్ఞాన వేదిక విజయవాడ శాఖ వారి ఆధ్వర్యంలో జరుగుచున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో నాల్గవ రోజు అభినయ నాట్య అకాడమీ వారి భరత నాట్య నృత్య రూపకాలు ప్రదర్శించటం జరిగినది. ఈ కార్యక్రమానికి మాజీ నాగవంశ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ బద్దు అప్పలకొండమ్మ , ఎన్టీఆర్ జిల్లా నాగవంశ ప్రెసిడెంట్ మద్దిల శ్రీనివా సరావు , ఎన్టీఆర్ జిల్లా నాగవంశ కార్యదర్శి తమ్మిన గణేష్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ దొంక రాజు పూజ కార్యక్రమంలో పాల్గొని శ్రీకృష్ణుని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొనటం చాలా సంతోషంగా ఉంది అన్నారు. శ్రీకృష్ణుడు కర్మయోగ సిద్ధాంతం ప్రకారం ప్రతీ ఒక్కరూ ఎలా నడుచుకోవాలో తన జీవితాన్నే ఒక ఉదాహరణ గా చూపించారు, తను ఆచరించటమే కాక సర్వ సృష్టికి అవసరమైనటువంటి జ్ఞానం కలిగిన భగవద్గీత ను ఉపదేశించాడు అని అన్నారు. అటువంటి భగవద్గీత ను శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు సుస్పష్టమైన, తేలికైన, దైవ భాష అయినటువంటి తెలుగు భాషలో ఎంతో విపులంగా, విజ్ఞానపరంగా వివరించారు అని అన్నారు. త్రైత సిద్ధాంతం ఆధారంగా చేసుకుని 101 గ్రంథాలు రచించటం సాధారణ మానవులకు సాధ్యం కాదని, యోగీశ్వరులు వారికి మాత్రమే అది సాధ్యం అయింది అని అన్నారు. ఇంకనూ అప్పల కొండమ్మ మాట్లాడుతూ "భగవద్గీత అనేది మానవుని ఎడల భగవంతుడు గీసిన గీత అని తెలిపారు. భగవద్గీతలోని ప్రతీ శ్లోకాన్ని శరీర పరిధిలో అర్థం చేసుకుని ఆచరిస్తే జీవుడు ఉన్నత స్థానానికి వెళ్ళగలడు అని , అటువంటి భగవద్గీత తెలిపిన శ్రీకృష్ణుడు జన్మదినాన్ని కృష్ణాష్టమి గా చేయటం గొప్ప విషయం అన్నారు. నూరుకు పైగా గ్రంథాలు వ్రాసి ప్రతీ ఏటా అనేక ప్రదేశాలలో కృష్ణాష్టమి చేయటానికి ఆద్యుడు యోగీశ్వరులు వారు అని తెలిపారు. ఇక్కడే కాక ఒరిస్సా, కర్నాటక లలో కూడా మొత్తం 205 ప్రాంతాల్లో ఆగష్టు 14 నుండి సెప్టెంబర్ 9 వరకు 11 రోజుల పాటు నిర్వహించటం జరుగుతున్నాయి అని అన్నారు. అనంతరం శ్రీకృష్ణుడి భక్తి రస గీతాలకు భరత నాట్యం నృత్య రూపకాలు చిన్నారులు ప్రదర్శించారు. వారికి గీతారత్నములు ను జ్ఞాపికలుగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రబోధ సేవ సమితి అధ్యక్షులు, సభ్యులు సురేష్, తిరుపతి, సత్యం, అప్పల నరసమ్మ, ఉమ, రాజీ, జయ, , సీత, సన్నీ, పైడప్పడు, లక్ష్మీ, గౌరీ, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారి లడ్డూపై ఆంక్షలు సరికాదు

● వైసీపీ నగర అధ్యక్షులు మల్లాది విష్ణు



**విజయవాడ,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాద విక్రయాలపై టీటీడీ ఆంక్షలు విధించడం ఎంతమాత్రం సరికాదని విజయవాడ వైసీపీ నగర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ఒక భక్తుడికి రెండు మాత్రమే లడ్డూలు ఇచ్చేలా రూల్స్ మార్చడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీ నూతన విధానాలపై భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని తిరుమల తిరుపతి దేవస్థానం సామర్థ్యం పెంచుకుంటూ పోవాల్సిందిపోయి.. ప్రసాదంపై ఆంక్షలు విధించడం సరైన విధానం కాదన్నారు. ఆ కలియుగ దైవాన్ని దర్శించుకున్న భక్తులు స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని అత్యంత ప్రియంగా స్వీకరిస్తారని.. ఇప్పటి వరకూ డబ్బులు చెల్లిస్తే ఒక్కొక్కరికి ఎన్ని లడ్డూలైనా ఇచ్చేవారన్నారు. కానీ టీటీడీ కొత్త నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసిందని.. ముఖ్యంగా దళారీ వ్యవస్థను పెంచిపోషించేలా ఉందని అభిప్రాయపడ్డారు. తక్షణమే లడ్డూ విక్షయాలపై ఆంక్షలు ఎత్తివేయాలని కోరారు.

# కృష్ణవరం టోల్ ప్లాజా వద్ద 7 లక్షల విలువ చేసే 84.66 కేజీల గంజాయి పట్టివేత



**కిర్లంపూడి,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** జగ్గంపేట నియోజకవర్గం కృష్ణవరం టోల్ ప్లాజా వద్ద. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు. గురువారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా. ఆయిల్ ట్యాంకర్ కెఎO1ఎఎం 3279.లో అక్రమంగా 43 గంజాయి ప్యాకెట్లను 84.66కేజీలు గంజాయి సుమారుగా ఏడు లక్షల విలువ చేస్తుందని డీఎస్పీ లతా కుమారి తెలిపారు. విశాఖపట్నం నుండి చెన్నై వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ లో ముందస్తు సమాచారం మేరకు తనిఖీలు చేస్తుండగా లారీ క్యాబిన్లో డ్రైవర్ సీటు కింద 43 ప్యాకెట్ల గంజాయిని పట్టుకోవడం జరిగింది జగ్గంపేట సిఐ లక్ష్మణరావు కిర్లంపూడి ఎస్సై సతీష్ వారి సిబ్బంది కలిసి గంజాయి తరలిస్తున్నలారీని పట్టుకోవడం జరిగింది అక్రమంగా తరలిస్తున్న వారిలో పాంజి సన్యాసిరావు, కైసర్ల దివాకర్, కొండా రెడ్డి, ఈ ముగ్గురిని అదుపులకు తీసుకోవడం జరిగింది ఇద్దరూ పరారీలో ఉన్నారు ప్రత్యేక బంధాలు ఏర్పాటు చేసి పట్టుకుంటామని డి.ఎస్పీ లతాకుమారి తెలిపారు వీరిని హనేబుల్ ప్రత్తిపాడు కోర్టుకి తరలిస్తున్నాం అని తెలిపారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో గంజాయి తరలిస్తున్న వారిని పట్టుకున్నందుకు జగ్గంపేట సిఐ లక్ష్మణరావును కిర్లంపూడి ఎస్సై సతీష్ వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, డిఎస్పీ లతాకుమారి అభినందించారు.

# మరలా వైఎస్ఆర్ విగ్రహ ఏర్పాటుకు సన్నాహాలు

● జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించిన రామిరెడ్డిపల్లి గ్రామస్తులు



**నందిగామ,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** పేదలకు కేటాయించిన స్థలంలో వైయస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న గ్రామ వైసీపీ నాయకుల ఆగడాలను అరికట్టి పేద కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కు దున్న కిషోర్ బాబు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కిషోర్ బాబు ఫిర్యాదు లేఖలో తెలిపిన వివరాలు మేరకు గతంలో మూడు ఎకరాల పొలాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి మండల పరిధిలోని రామిరెడ్డిపల్లి గ్రామం లోని ఎస్సీలకు కాలనీ మంజూరు చేయడం జరిగినది. ఆనాడు ఎస్సీలకు మూడు సెంట్లు చొప్పున మంజూరు చేయగా మిగిలిన స్థలాన్ని గత వైసిపి ప్రభుత్వం ఒక్కొక్కరికి సెంటున్నర భూమిని పంపిణీ చేశారు. అలా మంజూరు చేసిన ఒక లబ్ధిదారుని భూమిలో వైసిపి నాయకుడు అధికారాన్ని అడ్డుపెట్టుకొని వైఎస్సార్ విగ్రహా ఏర్పాటుకు ప్రయత్నాలు చేయటంతో ఆనాడు గ్రామస్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా విగ్రహా ఏర్పాటు పనులను నిలిపివేయాల్సిందిగా అధికారులు ఆదేశించారు. తిరిగి మరల ఇప్పుడు విగ్రహ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుండటంతో దున్న కిషోర్ బాబు తదితరులు జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించినట్టుగా ఫిర్యాదు లేఖ ద్వారా తెలియవచ్చినది.

# మొక్కల్ని నాటుదాం - కాలుష్యాన్ని తరిమికొడదాం

● మొక్కలు నాటిన ఎన్డీఏ కూటమి నాయకులు, మున్సిపల్ కమిషనర్



**నందిగామ,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనం- మనం కార్యక్రమంలో భాగంగా స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాలతో నందిగామ ఎన్డీఏ కూటమి నాయకులు మునిసిపల్ కమిషనర్ తో కలిసి శుక్రవారం స్థానిక ఫైర్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ ఈవీ రమణ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి విజనరీ సాధనకై ప్రభుత్వ పాఠశాలలో,ప్రభుత్వ కార్యాలయాలతో పాటు రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు చేపట్టాలని కోరారు. పట్టణ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఏచూరి రాము మాట్లాడుతూ అనాలోచిత నిర్ణయాలతో గత ప్రభుత్వం రహదారుల వెంట ఉన్న చెట్లను నరికి వేసి వాతావరణ కాలుష్యానికి పాల్పడ్డారని విమర్శించారు.కాలుష్య రక్కసి కారణంగా ప్రజలకు అనారోగ్య సమస్యలూ వెంటాడుతున్నాయన్నారు.కాలుష్య నివారణకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 'వన మహోత్సవం' కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది మరియు పట్టణ ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జనసేన కార్యకర్తల, అభిమానుల "పవనోత్సవాలు"



**వీరులపాడు, ఆగష్టు 30 (వార్తాప్రభ) :** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని తహశీల్దార్ కార్యాలయం పక్కన జనసై నికులు ఏర్పాటు చేసినట్లు జుజ్జూరు గ్రామ జనసేన నాయకుడు వరకుమార్ తెలిపాడు. రక్తదాన శిబిరాన్ని జనసేన నందిగామ నియోజకవర్గ ఇన్చార్జ్ తమ్మళ్లపల్లి రమాదేవి, మండల తహశీల్దార్ రాజ కిషోర్ లు కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జనసైనికులతో పాటు తెదేపా నాయకులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# జీజీహెచ్ నర్సింగ్ సిబ్బందికి అవగాహన



**కాకినాడ,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సెమినార్ హాల్ నందు సూపరింటెండెంట్ డా. ఎస్.లావణ్య కుమారి ఆధ్వర్యంలో జీజీహెచ్ లో నర్సింగ్ స్టాఫ్ అందరికీ హాస్పటల్లో విధులు నిర్వహించే సమయంలో ఇన్ఫెక్షన్ కు గురికాకుండా ఎలాంటి జాగ్రత్త పడాలి అనే అంశంపై సెమినార్ డా.ఎస్.లావణ్య కుమారి సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు.హాస్పటల్లో విధులు నిర్వహించే ఇన్ఫెక్షన్ బారిన పడడం జరుగుతుందని అయితే ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశంపై వైద్యులు వివరించారు.ఈ కార్యక్రమంలో డా. పివి. ప్రసన్న కుమార్, హెచ్ వో డి మైక్రో బయాలజీ డా.కె.ఎం.ఉమా మంజుల అసోసియేట్ ప్రొఫెసర్ అనస్థీషియా, డా.పి.యశోదమ్మ హెచ్ వో డి మెడిసిన్, డా.నిర్మల గ్రేస్ అసోసియేట్ ప్రొఫెసర్ మైక్రో బయాలజీ, డా.ఎం.యమునా రాణి అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ వై.సురేఖ తదితరులు ఈ కార్యక్రమంలో నర్సులను ఉద్దేశించి ప్రసంగించారు.

# ఘనంగా వనం - మనం కార్యక్రమం



**విస్సన్నపేట,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో నరేగా ఆధ్వర్యంలో వనం- మనం కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. పచ్చదనం పరిశుభ్రత లక్ష్యం గా ఏపీడి పార్థసారథి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో వాడవాడలా మొక్కలు నాటారు. ఎంపీపీ పి యం వనజాక్షి రాజేష్, ఎంపీడీవో ఎస్ వెంకటరమణ ఏపీవో అనురాధ జిల్లా టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు( దాబా శ్రీను) , జిల్లా నాయకులు ఆకుల రాధ, జనసేన మండల అధ్యక్షుడు యాసీన్, టిడిపి సీనియర్ నాయకులు పలగాని మాధవ, కేజీ స్వామి, నరేగా దాస్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.




"వనం -మనం" కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా, జి కొండూరు మండలం, జి.కొండూరు గ్రామ సచివాలయం-2 వద్ద మండల ప్రత్యేక అధికారి మోహన్ బాబు తో కలిసి శుక్రవారం మొక్కలు నాటుతున్న స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహాకూటమి టీడీపీ, జనసేన,బీజేపీ నాయకులు

-జి.కొండూరు,ఆగష్టు 30 (వార్తాప్రభ) :

# సైబర్ నేరాల కు మోస పోకుండా జాగ్రత్తగా ఉండండి

● సైబర్ నేరాలపై అవగాహన సదస్సులో పోలీస్ కమిషనర్



**విజయవాడ,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** బార్ అసోసియేషన్ మరియు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా సైబర్ నేరాలపై అవగాహన సదస్సు బి బి ఏ హాల్లో నిర్వహించడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజ యవాడ సిటీ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ ఎంతటి తెలివిగలవారైనా సరే సైబర్ మోసాలకు లోన అయ్యే అవకాశం ఉంటుంది అవగాహన కచ్చితంగా ఉండాలని వాటిని బారిన పడకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ఇందులో భాగంగా సైబర్ క్రైమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గుణ రామ్ , అజిత్ సింగ్ నగర్ పిఎస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివాజీ సైబర్ నేరాలు జరిగే విధానం పై వాటిని అరికట్టటానికి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ఉదాహరణలతో చక్కని అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో బి బి ఏ అధ్యక్షులు కొత్త చంద్రమౌళి ప్రధాన కార్యదర్శి అరిగల శివరామ ప్రసాద్ రాజా మరియు గవర్నింగ్ బాడీ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యులు చలసాని అజయ్ కుమార్, సుంకర రాజేంద్రప్రసాద్, సురా బత్తుల దుర్గా మల్లేశ్వరరావు మరియు న్యాయవాదులు పాల్గొని కమిషనర్ గారిని సత్కరించినారు.

# ఇంటింటా మొక్క నాటుదాం - సర్పంచ్ రాయల నాగరాణి




**విస్సన్నపేట,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని తెల్ల దేవరపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ రాయల నాగరాణి రాజా దంపతుల మొక్కల నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇంటింటా మొక్క నాటాలని తద్వారా ఊరు ఊరు నందనవనం అవుతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆశయం నెరవేరుతుంది అన్నారు.

# నీరు పల్లమెరుకు నిజం దేవుడెరుగు



**విస్సన్నపేట,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు గత ప్రభుత్వంలో 60 లక్షల నిధులతో నాడు నేడు పనులు నిర్వహించడం జరిగింది. సర్వ శిక్ష అభియాన్ అధికారులు పర్యవేక్షణ లో ఏర్పాటుచేసిన పార్కింగ్ టైల్స్ మునిగిపోవడంతో పాటు గ్రౌండ్ మొత్తం జలమయం కావడంతో అంటు రోగాల ప్రబలే అవకాశం ఉన్నదని నీరు నిలవకుండా మేరువా ఏర్పాటు చేయాలని సర్వత్రా కోరుతున్నారు.

# పలు గ్రామాలలో మొక్కలు నాటిన వీరస్వామిన్



**నందిగామ,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** మండలంలోని వివిధ గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత పెంపొందించడం కొరకు వనమహోత్సవం మొక్కల నాటు కార్యక్రమంలో ఐతవరం, మునగచర్ల గ్రామల తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి మొక్కలు నాటిన నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్. శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో జరిగిన వనం- మనం కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పి. శ్రీనివాస రావు.మరియు ఆయా గ్రామ తెలుగుదేశం పార్టీ , జనసేనా నాయ్నుకులు, కార్యకర్తలు మునగచర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ పంగులూరి నరసింహయ, గ్రామ తెలుగు దేశంపార్టీ రైతు నాయకులు కొల్లూరు నాగేశ్వరరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెమ్మసాని అశోక్, మరియు నాయకులు కార్యకర్తలు సచివాలయాల సిబ్బంది ఎన్ ఆర్ జి ఎస్ ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# రహదారి వెంబడి ఉన్న చెత్త తొలగించాలి: కలెక్టరు మహేష్ కుమార్



**అమలాపురం,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** చక్కని పారిశుధ్యం నిర్వహించే దిశగా రహదారుల వెంబడి ఉన్న చెత్త కుప్పలను తక్షణమే తొలగించి ఎస్ డబ్ల్యూపీసీ షెడ్డు లకు తరలించాలని జిల్లా కలెక్టరు పంచాయతీ అధికారులను ఆదేశించారు.జిల్లాలో పారిశుధ్య నిర్వహణపై అమలాపురం కలెక్టరేట్లో జిల్లా కలెక్టరు ఆర్.మహేష్ కుమార్ పంచాయతీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ.. జాతీయ, రాష్ట్ర, జిల్లా ప్రధాన రహదారులు, డ్రైనేజీలు,కాలువలు, ఏటిగట్ల వెంబడి పంచాయతీలు వేస్తున్న చెత్తకుప్పలను తక్షణమే తొలగించి జిల్లాలో సమీపంలోని ఎస్ డబ్ల్యు పి సి (సాలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్) షెడ్డులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ అంశంపై సంబంధిత పంచాయతీ సెక్రటరీలు ఈవోపీఆర్డీలు 14 రోజుల్లో తమ పరిధిలో ఎక్కడ పంచాయతీలు డంపు చేస్తున్న చెత్త కుప్పలు లేవని రాతపూర్వకంగా నివేదించాలన్నారు. జిల్లాలోని 385 గ్రామపంచాయతీలో ఇప్పటి వరకు 270 ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డుల నిర్మాణం పూర్తయిందని.. వీటిలో 193 షెడ్డులు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయని ..77 వివిధ కారణాల చేత పనిచేయడం లేదని తెలిపారు. మరో మూడు నెలల్లో 77 షెడ్డులను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు మరో 50 షెడ్డులు నూతనంగా నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. పంచాయతీలకు ఏ విధంగా ఎంత మొత్తంలో రెవెన్యూ వస్తుంది ? వచ్చిన రెవెన్యూ ని ఏ ఏ అవసరాల కోసం ఖర్చు పెడుతున్నారోనన్న విషయాలను వివరిస్తూ ఒక ఆన్లైన్ పోర్టల్ ను అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ ఆర్థిక అంశాల మీద అవగాహన కలిగిన ఇద్దరు పంచాయతీ సెక్రటరీలు, ఇద్దరు ఈవోపీఆర్డీలను ఒక బృందంగా నియమించి సాంకేతిక నిపుణుల సహాయంతో సంబంధిత పోర్టల్ ను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. 2023 -24 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని 385 గ్రామ పంచాయతీల పరిధిలో ఇంటి పన్ను ద్వారా 36,07,81,754 రూపాయలు నాన్ టాక్సెస్ కింద 9,91,64,449 రూపాయలు ఆదాయం వచ్చిందని పంచాయతీ అధికారులు జిల్లా కలెక్టరుకు తెలిపారు. పంచాయతీ అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ఎటువంటి ఫెర్రీలు నిర్వహించరాదని.. మండలాల పరిధిలో ఎన్ని ఫెర్రీలు నిర్వహిస్తున్నారు? భద్రత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అన్న అంశంపై ఆరా తీశారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఫెర్రీలను గుర్తించి నివేదించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సంబంధించి వారు చేస్తున్న పనుల వారీగా డేటా సమర్పించాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు బీమా సౌకర్యాలు ఉన్నాయా ఆయుష్మాన్ భారత్ ఐడీ లు క్రియేట్ చేశారా అని ఆరా తీసి వారి వివరాలను సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఈవో పి ఆర్ డి లు పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ ఈటెల రాజేందర్

## స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి తో కలిసి చెక్కులు పంపిణీ చేసిన మేయర్ శాంతి కోటేష్ గౌడ్





**జవహర్ నగర్, నవంబర్,30:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను మంజూరైన 198 మంది లబ్ధిదారులకు మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తో కలిసి చెక్కులు పంపిణీ చేసిన జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్,మాజీ మేయర్ మేకల కావ్య, చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ప్రతి పేదింటి మహిళకు ఒక వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కాప్రా తహసిల్దార్ సుచరిత, రెవెన్యూ అధికారులు, కార్పొరేటర్లు,కో–అప్షన్ సభ్యులు, అధికారులు, అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటిద్దాం.. మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి

**కీసర,నాగారం,ఆగస్ట్,30:(వార్తా ప్రభ)** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు శిల్పా నగర్ నందు ఉదయం 10:00 గంటలకు "డ్రై డే" ఫ్రైడే శుక్రవారం లో భాగంగా నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ మరియు టేమోపాస్ స్ప్రే, బ్లీచింగ్ చల్లిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణకు దోమలు వృద్ధి చెందే ప్రదేశాలు, మరియుమంచి నీటి నిల్వ ఉండే వస్తువులు అనగా ఎయిర్ కూలర్లు, డ్రమ్ములు నీటి తొట్లు టైర్లు మొదలగు వాటిని ప్రతి శుక్రవారం ఒక సారి ఖాళీ చేసి వాటిని పొడిగా ఉంచాలని పాత టైర్లు,డబ్బాలు, పాత్రలు,ఇంటి పరిసరాలలోకి వచ్చే మున్సిపల్ చెత్తబండికి అందించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. మరియు ఇంటి పరిసరాలలో నీరు నిలువ కుండా చూడాలి. మీ ఇంట్లో గల సెప్టిక్ ట్యాంక్ పైపులకు జాలి పెట్టాలని ఇంటి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ జి. రాజేంద్రకుమార్,6 వ వార్డు కౌన్సిలర్ కౌకుట్ల అనంతరెడ్డి, మున్సిపల్ సిబ్బంది మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ కోసం రిలే నిరాహార దీక్ష -పర్వత సతీష్ కుమార్ పటేల్.




**కూకట్ పల్లి,ఆగస్ట్ 30 (వార్తాప్రభ):**జగద్గిరిగుట్ట తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పర్వత సతీష్ కుమార్ పటేల్ అధ్వర్యంలో సమగ్ర కుల జనగన కొసం శుక్రవారం జగత్గిరిగుట్ట బస్టాప్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రిలే దీక్ష చేస్తున్న బీసీ నాయకులు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ ప్రకటించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు .ఈ కార్యక్రమంలో పంతుల మల్లయ్య, భక్తుల రామ నరసయ్య, వీరాంజనేయ చారి,విఠల్ ముదిరాజ్, ఉగ్గే శ్రీనివాస్ పటేల్, శ్రీరాములు, సిద్ధిరాములు, మాచర్ల భద్రయ్య మాదిగ, తెలుగు సుధాకర్, నరసయ్య మాదిగ,కృష్ణ గౌడ్ పల్లె, దత్త్రాద్రి నేత తదితరులు పాల్గొన్నారు.

# రైతుల రుణమాఫీ గురించి వ్యవసాయ అధికారితో మాట్లాడిన జుక్కల్ ఎమ్మెల్యే

**కామారెడ్డి, ఆగస్టు 30. (వార్తాప్రభ)** రైతుల రుణమాఫీ గురించి కామారెడ్డి



జిల్లా మదన్నూర్ మండల వ్యవసాయ అధికారితో మాట్లాడిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు. రుణమాఫీకి అర్హత ఉన్నా మాఫీ కానీ రైతుల వివరాలు సేకరించి సాంకేతిక పరమైనటువంటి సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇది రైతు ప్రభుత్వమని,ఏ ఒక్క రైతు నష్ట పోకూడదని,అర్హులైన ప్రతి ఒక్క రైతుకు మాఫీ జరిగి తీరాలన్నారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, అధికారులు మహారాష్ట్రలోని నిర్మాణంలో ఉన్న లెండి ప్రాజెక్టు సందర్శనకు బయలుదేరి వెళ్లారు.

# విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోండి!!

- నైపుణ్యం, కమ్యూనికేషన్ డెవలప్మెంట్ కోసం ఇన్వెస్టిచర్ వేడుక
- లీడర్స్ అందరూ మిగతా విద్యార్థులకు "రోల్ మోడల్"గా నిలవాలి
- సమాజాభివృద్ధిలో విద్యార్థులదే తొలిమెట్టు
- కందుల సంధ్యారాణి, రామగుండం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్

**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 30 (వార్తాప్రభ ప్రతినిధి)** విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోండి అని సూచించారు రామగుండం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి. ఈ మేరకు శుక్రవారం ఎన్టీపీసీలోని బచ్ పన్ పాఠశాలలో నిర్వహించిన "ఇన్వెస్టిచర్ వేడుక"కు ముఖ్య అతిథిగా సంధ్యారాణి హాజరై విద్యార్థులకు పలు సూచనలను చేశారు. నైపుణ్యం, కమ్యూనికేషన్ డెవలప్మెంట్ కోసం ఇన్వెస్టిచర్ వేడుక ఎంతగానో






దోహదపడుతుంది అని అన్నారు. యువ నాయకులను గుర్తించి, సాధికారత కల్పించేందుకు, బాధ్యతాయుత భావాన్ని పెంపొందించడానికి, సమాజాభివృద్ధికి వారి సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఇవి వేదికగా పనిచేస్తాయి విద్యార్థుల పాత్ర, విలువలు మరియు నాయకత్వ లక్షణాలను రూపొందించడంలో అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉంటాయి అని తెలిపారు. పాఠశాలలో వివిధ విభాగాలకు క్యాపిటన్స్, వైస్ కెప్టెన్స్ గా ఎన్నికైనటువంటి లీడర్స్ అందరూ మిగతా విద్యార్థులకు "రోల్ మోడల్"గా నిలవాలి అని తెలిపారు. నాయకత్వ లక్షణాలతో సమాజంలో ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దబడతారు అని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన లీడర్లను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు మహిళా నాయకురాలు సంధ్యారాణి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, టీచర్లు, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గాంధీలో ఆమరణ నిరహార దీక్ష చేస్తున్న నేతలకు సంఘీభావం

- బీసీ కులగణన పై సీఎం స్పందించాలి
- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బీసీలకు కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ తో గాంధీ ఆసుపత్రిలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు సిద్దేశ్వర్లు,బీసీ అజాది ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జక్కని సంజయ్ లకు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ కులగణన చేపట్టిన తర్వాతే ఎన్నికలు నిర్వహిస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించిన రేవంత్ రెడ్డి అధికారం చేపట్టి 8 నెలలు దాటినా కులగణన ప్రక్రియ మొదలు పెట్టకుండా కేంద్ర నిధులు రాకుండా వెనక్కి పోతాయనే సాకుతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే కుట్రలు చేస్తున్నాడన్నారు. బీసీ కులగణన పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించి మంత్రుల బృందాన్ని ఆసుపత్రికి పంపి,నేటికీ 6 రోజులుగా దీక్ష చేస్తున్న నాయకుల డిమాండ్ పరిష్కరించి దీక్ష విరమింపజేయాలని కోరారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో ఎక్కువగా రెడ్లు పాలించడం మూలంగా రాజ్యాధికారంలో బహుజనులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఇద్దరితో మొదలైన దీక్ష రాష్ట్ర వ్యాప్తంగా అంటుకొని పాలకుల కుర్చీలు ఖాళీ కాకముందే ప్రభుత్వం మేల్కొని బీసీ కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలాని డిమాండ్ చేశారు. సంఘీభావం తెలిపిన వారిలో మురళి,శివ,నరేష్,రవిశంకర్ తదితరులు ఉన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

- కాలనీలో పర్యటించి అధికారులను ఆదేశించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి,ఆగస్టు 30 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్



కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ వాసులు తో కలిసి పర్యటించి ఎక్కడ ఉన్నా సమస్యలు అడిగి తెలుసుకునీ నెలకొన్న సమస్యలపై సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తమ కాలనీలో మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్,సిసి రోడ్లు,నిర్మాణము పనులను పూర్తి చేయాలని మరియు మంచి నీటి వసతిని మెరుగుపర్చాలని,పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరారు. అనంతరం.స్థానికంగా ఉన్న మురుగు నీటి కాలువ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవటం జరుగుతుందని,సరైన చర్యలు తీసుకోకపోవటం,శుభ్రం చెయ్యకపోవటం వల్ల తరచూ అనారోగ్యపాలుకావాల్సి వస్తోందని కాలనీ వాసులు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి దృష్టికి తీసుకుని వచ్చారు. దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు. అందుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ లో మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ పనులను మరియు రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తామని,మంజీర మంచీ నీటి వసతిని మెరుగుపరుస్తామని,దశల వారిగా అన్ని పనులు పూర్తి చేసి నేతాజీ నగర్ కాలనీ లో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలియచేసారు. మూడున్నర సంవత్సరాలు వ్యవధిలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యాకమాలు చేయడమే లక్ష్యంగా ముందుకు పోతూ పని చేస్తానని వారు అన్నారు, నిరంతరం ప్రజాసేవలో ఉంటూ ఎక్కడ కూడా సమయాన్ని వృధా చేయకుండా గచ్చిబౌలి డివిజన్ అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడం కోసం శ్రమిస్తూ ఉంటానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ సునీల్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భేరీ రామచందర్ యాదవ్,నేతాజీ నగర్ కాలనీ ఉప అధ్యక్షులు రాయుడు,సీనియర్ నాయకులు శేఖర్,రాజు,చంద్ర మౌళి సుమన్,మన్నే రమేష్, బాలరాజు,నేతాజీ నగర్ కాలనీ వాసులు,స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ కమాన్ ప్రవేశ తోరణంకు పూజ చేసిన వడ్డేపల్లి



**కూకట్ పల్లి, ఆగస్ట్ 30 (వార్తాప్రభ):**కూకట్ పల్లి వివేకానంద నగర్ కాలనీలోని శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ కమాన్ (ప్రపేశ తోరణం) నిర్మాణానికై వివేకానంద నగర్ కాలనీ అధ్యక్షులు వడ్డేపల్లి రాజేశ్వరరావు శుక్రవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ కాలని సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

# కాసాని పరామర్శించిన ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కాసాని కలిసిన ఎంపీ అనారోగ్యానికి గురై ఆరోగ్యంతో ఆసుపత్రి నుంచి స్వగృహానికి వచ్చిన సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య ని పరామర్శించి యోగక్షేమాలు అడిగిన తెలుసుకున్న ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయ రఘురాం రెడ్డి వారి వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగ సీతారాములు సోసైటి చైర్మన్ మండె వీర హనుమంతరావు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ. మండల కమిటీ సభ్యులు కాట్రాల తిరుపతిరావు. కొండె కృష్ణ. గండమాల భాస్కర్. తదితరులు పాల్గొన్నారు

# విదేశం నుంచి స్వదేశానికి విచ్చేసిన ఝాన్సీ రెడ్డికి శుభాకాంక్షలు

- తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్



**తొర్రూర్ ఆగస్టు 30 (వార్తా ప్రభ)**అమెరికా పర్యటన ముగించుకొని స్వదేశానికి విచ్చేసిన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని, శుక్రవారం కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ మర్యాదపూర్వకంగా కలిసి, ఝాన్సీ రెడ్డినిశాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, నాపై కృతజ్ఞత భావంతో ఉన్న, సురేందర్ కి తోటి జర్నలిస్టు సోదరులందరికీ, శుభాభినందనలు తెలియజేశారు. జర్నలిస్టు వృత్తి పట్ల అంకితభావంతో పనిచేస్తూ సమాజంలో మంచి గుర్తింపును సంపాదించాలని ఆమె ఆకాంక్షించారు. నా యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా జర్నలిస్ట్ సోదరులకు ఉంటాయని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

# గణేష్ నిమజ్జన కార్యక్రమ నిర్వహణ పనులను పరిశీలించిన నగర మేయర్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 30 (వార్తాప్రభ):**వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి కూకట్ పల్లి బాలాజీనగర్ డివిజన్ లోని రంగధముని చెరువు లో జరిగే నిమజ్జన కార్యక్రమ నిర్వహణ పనులను పరిశీలించారు. స్థానిక కార్పొరేటర్ శిరీష బాబురావు, జోనల్ కమిషనర్ ఆపూర్వ్ చౌహన్, మరియు అన్ని శాఖల అధికారులతో మాట్లాడి నిమజ్జనాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు వహించాలని మేయర్ తెలిపారు. పర్యావరణ దృశ్య మట్టి వినాయకులను మాత్రమే ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.సి రమేష్, ఏఈ శ్రీనివాస్,వాటర్ వర్క్స్ డిజిఎం శిరీష ,మేనేజర్ సలోని,డిఈ స్వప్న, ఏంటోమోలజి మహేందర్, ఎలక్ట్రికల్ ఎ.ఈ,పోలీసు అధికారులు సిఐ ముత్తు, ఎస్.ఐ ఇంద్రసేన రెడ్డి, ట్రాఫిక్ సి.ఐ ముత్తు యాదవ్,రాంకీ సంస్థ మేనేజర్ హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు...

**అదిలాబాద్ ఆగస్ట్ 30 (వార్తాప్రభ)**మున్సిపల్ కౌన్సిలర్లు పార్టీని వదిలి ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆధ్వర్యంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ముగ్గురు కౌన్సిలర్లు సంజయ్,వార్డు నెంబర్,(20),6వ వార్డు కౌన్సిలర్ నెమలికొండ విషు,40 వార్డు కౌన్సిలర్ భరత్ కుమార్ లను సాదరంగా ఆహ్వానించి ఎమ్మెల్యే పాయల్ శంకర్ బిజెపి కండువాలు కప్పారు. బీ ఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో పెరిగిన జనాధారణ,ఎమ్మెల్యే పాయల శంకర్ ఆధ్వర్యంలో పట్టణాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని బిజెపిలో చేరడం జరిగిందని కౌన్సిలర్లు తెలిపారు. పార్టీ కోసం సైనికుల్లా పనిచేస్తామని అన్నారు. వీరి వెంట 150 మంది కార్యకర్తలు బిజెపి కండువా కప్పుకున్నారు...

# ఎడిటోరియల్

## నెలకొక వైసీపీ లీడర్ సెన్సేషనల్ న్యూస్.. ఏంటి ఈ గోల ?

వైసీపీకి భారీ ఓటమితో తల బొప్పి కట్టింది. అయితే దానితో పాటుగా అన్నట్లుగా మోరల్ గ్రౌండ్స్ లో ఆ పార్టీకి పూర్తిగా ఇరకాటంలో పెట్టేలా సంఘటనలు వరసబెట్టి సాగుతున్నాయి. ఇవన్నీ మీడియాలో తెగ హాల్ చల్ చేస్తున్నాయి. నిజానికి చూస్తే ఇవన్నీ పాతవే. కానీ ఇపుడు మీడియాకు సీరియల్ స్టోరీస్ గా మారుతున్నాయి.దాంతో డీబేట్ల మీద డిబేట్లు పెడుతూ మీడియా వైసీపీని బదనాం చేస్తూంటే సోషల్ మీడియాలో టీడీపీ యాక్టివిస్టులు వైసీపీతో ఒక చెడుగుడు ఆడుగుంటున్నారు. ఇదంతా ఈ రోజుది కాదు అని కూడా చెప్పాలి. వైసీపీ అధికారంలో ఉన్నపుడు మొదలైన గోల ఇది.ఒక మంత్రి అప్పట్లో అరగంట అన్నారని, మరో మాజీ మంత్రి గంట అని ఎవరినో ఫోన్ చేసి మాట్లాడారని మీడియా తెగ గోల పెట్టింది. ఆనాడే కనుక వైసీపీ అధినాయకత్వం వీటి మీద పూర్తి స్థాయి విచారణ చేసి తమ పార్టీ వారికి గట్టిగా కాషన్ ఇచ్చి ఉంటే ఇప్పటికి అంతా సర్దుకునేది అని అంటున్నారు.అలా చేయకుండా సైలెంట్ గా ఉండబట్టే అవి మితిమీరుతున్నాయి. పాత కేసులు కూడా కొత్త కేసులు మాదిరిగా బయటకు వచ్చి వైసీపీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. వైసీపీలో చూస్తే కనుక ఒక ఎంపీ గోరంట్ల వీడియో అంటూ అప్పట్లో విపరీతంగా ప్రచారం చేశారు.అది కూడా వైసీపీ నైతికతను దెబ్బతీసేలా సాగింది. అదే విధంగా చూస్తే శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మరో మహిళతో ఉండటం ఆయన భార్య కుమార్తె ఆయన ఇంటి ముందే ఆందోళన చేయడం ఇవన్నీ గత నెల అంతా మీడియానే పూర్తి అటెన్షన్ లో పెట్టేశాయి. వాటి మీదనే చర్చలు వేడిగా సాగాయి.ఈ మధ్యలో మరో ఎమ్మెల్సీ అనంత బాబు ఎపిసోడ్. ఆయన కూడా అసభ్యంగా మాట్లాడారని ఆయన వీడియోలను ఏవేవో మీడియా ప్రచారం చేసింది. ఇక లేటెస్ట్ టాపిక్ ఏంటి అంటే ముంబైకి చెందిన ఒక నటితో వైసీపీ నేతకు పరిచయాలు ప్రేమలు అవి కాస్తా వేధింపులు బెదిరింపులు కేసుల దాకా వెళ్ళాయని వైసీపీ అధికార బలంతో ఆ కేసుని టర్న్ తిప్పి సదరు సినీ నటిని ఆమె కుటుంబాన్ని బాధితురాలిగా చేసారని మరో ఎపిసోడ్ ముందుకు వచ్చింది.ఇవన్నీ చూసినపుడు వైసీపీ ఎంతలా నైతిక పతనం చెందుతోందో అని టీడీపీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా మీడియా సమావేశంలోనూ వ్యాఖ్యానించారు. ఒక పార్టీలో ఇలాంటివి జరుగుతూంటే అధ్యక్షుడిగా ఉన్న వారు రెస్పాండ్ కారా. ఎందుకు మౌనం పాటిస్తారు, అసలు ఏమనుకుంటున్నారు మీరు అని ఆయన జగన్ మీద ఇండైరెక్ట్ గా కామెంట్స్ చేశారు.అయితే దానికి మాజీ మంత్రి పేర్ని నాని గట్టిగానే కౌంటర్ వేశారు అదెప్పుడో 2014లో వైసీపీ తరఫున అసెంబ్లీకి నామినేషన్ వేసి ఆ తరువాత మా పార్టీకే సంబంధం లేని వ్యక్తి ఎవరో బాలివుడ్ నటితో వివాదం పెట్టుకుంటే ఆ బురద మాకు తెచ్చి పూస్తారా అని ఫైర్ అయ్యారు. అంతే కాదు ఆ నటి మీద కేసులు కానీ ఆ ఘటనలు కానీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నపుడు జరిగాయని, అపుడు ప్రభుత్వానికి ఏమిటి సంబంధం అని ప్రశ్నించారు.కొందరు ఐఏఎస్ అధికారుల మీద కేసులు పెట్టడానికి ప్రభుత్వం ఈ కేసుని ముందుకు తెచ్చిందని కూడా పేర్ని నాని అన్నారు. మొత్తానికి ఈ విషయంలో డిపెండ్ చేసుకోలేక వైసీపీ సతమతం అవుతున్నదని అంతా అంటున్నారు. ఒక వ్యక్తికైనా వ్యవస్థకైనా సంస్థకైనా నైతికత చాలా ముఖ్యం.అలా ఉన్నట్లుగా బిల్డప్ అయినా ఇవ్వాలి. రచ్చ కాకుండా చూసుకోవాలి. కానీ వైసీపీ మాత్రం అదే పనిగా దొరికిపోతోంది. ఇలాంటి వాటిని ఎలా మేనేజ్ చేయాలో తెలియక జరుగుతోందా లేక ఇవన్నీ వారి వ్యక్తిగత విషయాలు అని అధినాయకత్వం చూసీ చూడనట్లుగా వదిలేయడం వల్ల జరుగుతోందా అన్నదే చర్చగా ఉంది.మహాకవి శ్రీశ్రీ చెప్పినట్లుగా ఎవరైనా పబ్లిక్ లోకి వస్తే వారి పర్సనల్ అంటూ ఏమీ ఉండదు, అందువల్ల పార్టీలో క్రమశిక్షణా చర్యలు అన్నవి వైసీపీలో మొదట్లోనే గట్టిగా తీసుకుని ఉంటే ఈ సీన్ వచ్చేది కాదని అనేవారూ ఉన్నారు.నిజం చెప్పాలంటే ఈ రోజులలో ఎవరూ పత్తిత్తులు కారు. కానీ మాంసం తిన్నామని ఎముకలు మెడలో వేసుకుని మాత్రం తిరగరు. అలా వైసీపీ నేతలే రోడ్డున పడిపోతున్నారు. అల్టిమేట్ గా వైసీపీ ఇమేజ్ డ్యామేజ్ అవుతుంది. సోషల్ మీడియాలో అయితే వైకాపా పార్టీ కాదు వైకామా పార్టీ అని ట్రోల్స్ చేస్తున్నారు అంటే సామాన్య జనానికి ఆ పార్టీ మీద ఎలాంటి వ్యతిరేకతను పెంచడానికి ఇదంతా చేస్తున్నారో అర్థం చేసుకోవాలని అంటున్నారు

## తెలుగోడిగా గర్వించు!



వీణ మీటినట్లు
వినసొంపుగా నుండు
తేనెలాగ తెలుగు
తీయదనమే మెండు
పద పదమున సొగసు
పండు వెన్నెల రీతి
దేశ భాషలందు
మన తెలుగే ఖ్యాతి
అక్షరాలు చూడ
ముగ్ధమనోహరమే!
హృదయాలను దోచు
తెలుగు నుడికారమే!
భగవంతుని వరము
తెలుగని భావించు!
తెలుగోడిగా నువ్వు
గొప్పగా గర్వించు!

**-గద్వాల సోమన్న**
9966414580

## ఉగ్ర నరసింహారెడ్డి సారధ్యంలో నేడే ఉచిత వైద్య శిబిరం



**కనిగిరి ఆగస్టు 30 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి సారాధ్యంలో ఒంగోలు వారి చైతన్య కార్డియాక్ సెంటర్ మరియు స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో నియోజకవర్గం పిసి పల్లి మండలం నేరేడుపల్లి గ్రామంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ప్రారంభిం చనున్నారు. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి బడుగు బలహీన వర్గాల వారికి వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్న ఒంగోలు కార్డియాక్ సెంటర్, స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రి వారు అభినందనీయులని డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు.

# కక్ష సాధింపులు లేని రాజ్యాంగబద్ధంగా పాలకులు పరిపాలన చేయాలి

- ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే మెరుగైన మద్యం అమ్మకాలు పాలసీని అమలు చేస్తున్నారు
- ప్రజల ఆరోగ్యం కోసం మెరుగైన మంచి పాలసీల వైపు అడుగులు పడ్డంలేదు
- కళ్ళకు గంతలతో గాంధీ నాగరాజన్ నిరాహార దీక్షలో ఆయన ఆవేదన



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 30: (వార్తా ప్రభ ప్రతినిధి )**రాజకీయ కక్షలకు,ప్రతీకారాలకు అతీతంగా పాలకులు రాజ్యాంగబద్ధంగా పరిపాలన చేయాలని గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు,నేటి గాంధీ ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ కోరారు. రాష్ట్రంలో, దేశంలో ప్రభుత్వాలు మారినట్టే..మద్యం అమ్మకాల పాలసీలు మారుతున్నాయని ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా సంపూర్ణ మద్యపాన నిషేధం విధించకుండా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడానికి మెరుగైన మార్గాలు ఎంచుకుంటున్నారేగాని.. ప్రజలు ఆరోగ్యం క్షీణిస్తోందనే విషయాన్ని విస్మరించడం బాధాకరమని నేటి గాంధీ ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం ఊర్మిళా నగర్ లోని గాంధీ ట్రస్ట్ కార్యాలయంలో ఆయన కళ్ళకు గంతలతో నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా గాంధీ నాగరాజన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీని గాడ్సే హత్య చేసిన జనవరి 30వ తేదీని జ్ఞాపకం చేస్తూ ప్రతినెలా 30వ తేదిన తాను కళ్ళకు గంతలతో నిరసన తెలియజేస్తూ వస్తున్నానని చెప్పారు. నేటి పాలకులు ప్రతిపక్ష పార్టీలను ఇబ్బంది పెట్టేలా చూడడం సరికాదని, రాజ్యాంగబద్ధంగా చట్టబద్ధంగా ప్రజాస్వామ్యం యుతంగా పరిపాలన చేయాలనీ చెప్పారు. అధికారాన్ని కక్ష సాధింపులకు వాడే విధానాన్ని ప్రభుత్వాలను నడిపే రాజకీయ పార్టీల నాయకులు విడనాడాలని గాంధీ నాగరాజన్ విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఏ కొండూరు తదితర ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉండటం ఆందోళనకరమని, కిడ్నీ వ్యాధి సమస్యలకు తగిన పరిష్కారం చూపించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆయా ప్రాంతాలకు కృష్ణ నది రక్షిత మంచినీటి జలాలను వెంటనే అందజేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలకు మంచి విద్య ,వైద్యం అందజేయడం తద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంచాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. వీధికొక్క గాంధీ తయారైతేనే గాని భారతదేశం మళ్ళీ ప్రజాస్వామ్య యుతంగా తయారు కాగలదని అభిప్రాయపడ్డారు . ఈ కార్యక్రమంలో బంగారు భారతి,నేటి గాంధీ సతీమణి శ్రీమతి ఆర్ ఎన్ శివరంజని, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ తత్పరుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

- జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 30: (వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చిన సేవా తత్పరుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ కొనియాడారు. శుక్రవారం పవన్ కళ్యాణ్ జన్మదిన సేవా కార్యక్రమాల్లో భాగంగా విద్యాధరపురం ప్రాంతంలో నీ ఎన్ కన్వెన్షన్ సెంటర్లో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని బాధిత శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే సితార సెంటర్ వద్ద సేవా కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు . ఈ సందర్భంగా బాధిత శంకర్ మాట్లాడుతూ ప్రజలకు చేతనైనంత సేవ చేయాలనే లక్ష్యంతో పవన్ కళ్యాణ్ రాజకీయ రంగంలోకి వచ్చారని చెప్పారు. పేద ప్రజల కోసం తన సొంత డబ్బును కూడా ఆయన ఖర్చు చేస్తూ వస్తున్నారని కొనియాడారు. పవన్ కళ్యాణ్ తమ దిక్సూచి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన విజయవాడ ప్రధాన కార్యదర్శి లింగం శివప్రసాద్ మాట్లాడుతూ సుపరిపాలనే ధ్యేయంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరిపాలన చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రజలంతా పవన్ కళ్యాణ్ నాయకత్వం పట్ల ఎంతో ఆదరాభిమానాలు కనబరుస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మర్రి శివకృష్ణ, సిరిపురం జోషి కిరణ్, మంగం రాంబాబు ,పిడుగు రమణ, మంతాపురం రాజేష్, అనిల్ కుమార్ , పి. జగదీష్ , పి. సతీష్, కోలాటం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకం తోనే మానవజాతి మనుగడ సాధ్యం

- 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 30: (వార్తా ప్రభ ప్రతినిధి )**పచ్చని చెట్ల తోనే మానవజాతి మనుగడ ముడిపడి ఉందని 44 వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మిషన్ హరితాంధ్రప్రదేశ్లో భాగంగా వనం మనం కార్యక్రమాన్ని శుక్రవారం 44వ డివిజన్లోని మువ్వల వారి వీధిలో మొక్కలు నాటి కార్పొరేటర్ రత్నకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రత్నకుమారి మాట్లాడుతూ కార్బన్ డయాక్సైడ్ ని గ్రహించి మనకు ప్రాణాధారమైన ఆక్సిజన్ నీ విడుదల చేసే చెట్లు మానవులకు చేసే మేలు ఎనలేనిదని అన్నారు. విచక్షణ రహితంగా చెట్లను, అడవులను నాశనం చేయడం అనేక రోగాలకు కారణం అవుతుందని ఆమె అన్నారు. మానవాళికి ఎంతో ఉపయోగపడే చెట్లను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. డివిజన్లోని ప్రతి ఇంటిలోనూ మొక్కల పెంపకాన్ని కొనసాగించాలని కార్పోరేటర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వై. సుజనా చౌదరి మార్గదర్శకత్వంలో డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఆయన కోరారు. విజయవాడ నగరాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే వై. సుజనా చౌదరి నాయకత్వంలో డివిజన్ అభివృద్ధికి తాము కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ . వెంకటేశ్వరరావు ,సచివాలయం సెక్రటరీలు కట్టా మారేశ్వర రావు, జీ. రమేష్, బి. అనిల్ కుమార్, శానిటరీ మేస్త్రీలు ధనరాజ్, కుసుమకుమారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు గంటల రైలు సర్వీస్ ను పునరుద్ధరించాలి!!!



**మచిలీపట్నం ఆగస్టు 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రయాణికుల సౌకర్యార్థం మచిలీపట్నం రైల్వే స్టేషన్ కు మంజూరైన పనులను వెంటనే పూర్తి చేయాలని స్టేషన్ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు కు బీ.సీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గతంలో ఎం.పీ బాలసౌరికి రైల్వే స్టేషన్లో వృద్ధులు,పిల్లలు, దివ్యాంగుల సౌకర్యార్థం లిఫ్ట్ ఏర్పాటు కోసం వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. తక్షణమే స్పందించిన ఎం.పీ లిఫ్ట్ తో పాటు ఎస్కలేటర్, షెల్టర్లు, స్టేషన్ ఎలివేషన్ వంటి పనుల నిమిత్తం రూ. 25 కోట్లు మంజూరు చేయించారని వివరించారు. కానీ సంబంధిత పనులు ఆచరణ శూన్యంగా మిగిలాయన్నారు. దీనిపై గతంలో స్టేషన్ మాస్టర్ ని కలవగా అమృత్ భారత్ పథకం కింద పూర్తవుతాయని తెలిపారన్నారు. దాదాపు సంవత్సర కాలం గడుస్తున్న అభివృద్ధి పనులు పూర్తిగా కాకపోవడంతో ప్రయాణికుల ఇబ్బంది దృష్ట్యా త్వరగాతిన పనులను పూర్తి చేయాలని స్టేషన్ సూపర్ ఇంటెండెంట్ ను కోరినట్టుగా సుబ్రహ్మణ్యం తెలిపారు. అంతేకాకుండా విజయవాడ నుంచి బయలుదేరు శాతవాహన, రత్నాచల్,పినాకిని రైళ్లను అందుకోవడానికి తెల్లవారుజామున 3 గంటలకు మచిలీపట్నం నుంచి రైలు సర్వీసు ఉండగా దానిని గం.3:45 మార్చడంతో ఆయా సర్వీసులు అందుకోవడానికి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరల గం. 3 సర్వీస్ ని పునరుద్ధరించాలని కొరామన్నారు. అలాగే మచిలీపట్నం నుంచి తిరుపతికి వారానికి ఒక సర్వీసే ఉండగా, దానిని ఏడు రోజులు కొనసాగించాలని కోరడం జరిగిందని సుబ్రమణ్యం తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో కోమటి శ్రీను, జోగి శివ, చింతపట్ల నాని,పడమట కోటేశ్వరరావు, ధనికొండ చిన్ని, బి. కోటేశ్వరరావ, చేవూరి శ్రీను తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

# న్యూ భగత్ సింగ్ నగర్ లో 11 లక్షలు తో రోడ్లు, కాలువల నిర్మాణం

- 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 45 వ,డివిజనులో స్థానిక న్యూ భగత్ సింగ్ నగర్ లో 11 లక్షల రూపాయలతో రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణం చేపట్టినట్లు 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య చెప్పారు. న్యూ భగత్ సింగ్ నగర్ లో రోడ్డు , కాలువల నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధురి లావణ్య మాట్లాడుతూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ ,విజవాడ పశ్చిమ శాసనసభ్యులు వై.సుజనా చౌదరి తదితర పెద్దల నాయకత్వంలో 45 వ డివిజన్ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా తాము పనిచేస్తున్నట్లు వివరించారు. తెలుగుదేశం నాయకులు మైలవరపు కృష్ణ మాట్లాడుతూ 45వ డివిజన్లో తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వై. సుజనా చౌదరి సహాయ సహకారంతో డివిజన్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర



**కనిగిరి ఆగస్టు 30 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలో వనం మనం కార్యక్రమంలో భాగంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరిలోని ఫారెస్ట్ ఆఫీసులో మొక్కలు నాటారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనం మనం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు అందరూ భాగస్వాములు కావాలని ఈ బృహత్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, ప్రతి ఒక్కరూ చెట్లను నాటి వాటిని పెంచి పెద్దవి చేయాలని, అలా చేసినట్లయితే భావితరాలకు మేము పర్యావరణం అందించిన వారు అవుతామని శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కనిగిరి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసులు రెడ్డి, రాచమల్ల శ్రీనివాసులు రెడ్డి, కనిగిరి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్ అధికారులు, నాయకులు, పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రోగెషన్ లో తల్లిదండ్రులను కూడా భాగస్వామ్యం చేస్తాం

- చంద్రంపాలెం జడ్పీహెచ్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి లోకేష్
- సమస్యలపై విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్న మంత్రి
- మరుగుదొడ్ల నిర్వహణలో లోపాలను గుర్తించిన మంత్రి నారా లోకేష్




**విశాఖపట్నం:ఆగస్టు 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బడిబాట కార్యక్రమంలో భాగంగా విశాఖలోని చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాలకు విచ్చేసిన మంత్రికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛాలతో భారీగా స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలోని సరస్వతీ దేవి విగ్రహానికి మంత్రి పూలమాల వేశారు. పాఠశాల ఆవరణలో మొక్క నాటారు.చంద్రపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న వివిధ సెక్షన్లను మంత్రి తనిఖీ చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద పాఠశాల అని, ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఐఐటీ వంటి ప్రముఖ విద్యాసంస్థల్లో సీట్లు పొందారని మంత్రి వారిని ఉత్తేజపరిచారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాలను ఈ సందర్భంగా మంత్రి పరిశీలించారు. ఓ విద్యార్థినిని టెక్స్ట్ బుక్ చూసి ఓ పేరా చదవమన్నారు. ఇంగ్లీషును చదవగలుగుతావా అని సదరు విద్యార్థినిని అడిగారు. దీంతో ఆ విద్యార్థి టెక్స్ట్ బుక్ లోని ఓ పేరా చదివి వినిపించారు. చదివి ఏం అర్థం చేసుకున్నావని, అర్థం చేసుకున్నది తెలుగులోనైనా చెప్పాలని మంత్రి సూచించారు. తెలుగులో చదివేందుకు తాను ఇబ్బందులు పడ్డ విషయాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. పేరాగ్రాఫ్ లో ఏం అర్థమైందని తరగతిలోని విద్యార్థులను అడిగారు. సదరు పేరాలో ఉన్న సౌతాఫ్రికా అంటే ఏమిటని, నెల్సన్ మండేలా గురించి తెలుసా అని మంత్రి ప్రశ్నించారు. విద్యార్థులందరూ సౌతాఫ్రికా అంటే దేశమని చెప్పారు. మనకు జాతిపిత మహాత్మా గాంధీ ఎలానో నెల్సన్ మండేలా కూడా స్వాతంత్ర్య సమరయోధుడని మంత్రి వివరించారు. బ్యూటీ ఆఫ్ డెమోక్రసీ అంటే ఏమిటో తెలుసా అని ప్రశ్నించారు. విద్యార్థుల ప్రోగ్రెషన్ లో తల్లిదండ్రులను కూడా భాగస్వామ్యం చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి తల్లిదండ్రుల నుంచి కూడా ఫీడ్ బ్యాక్ తీసుకుంటామన్నారు.

# మొక్కల్ని నాటుదాం-పర్యావరణానికి ఊపిరి పోద్దాం

- కాలుష్యాన్ని తరిమికొడదాం
- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 30(వార్తా ప్రభ ప్రతినిధి):-** మొక్కల్ని నాటి, పర్యావరణానికి ఊపిరి పోసి, కాలుష్యాన్ని తరిమికొట్టి, మనమందరం ఆరోగ్యంగా జీవిద్దామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలోని జాపూడి గ్రామంలోని వెంకటేశ్వరస్వామి వారి దేవాలయ ప్రాంగణంలో ఆయన శుక్రవారం ఉదయం మనం-వనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. రావి, వేప, నాగమల్లి, తదితర మొక్కలు నాటి మొక్కల పెంపకం ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఏపీలో పచ్చదనం పెంపొందించేందుకు మహాకూటమి ప్రభుత్వం మనం-వనం కార్యాక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. నేడు పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కాకాని గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారన్నారు. వృక్ష సంపదతో ఆహ్లాదకర వాతావరణం ఉంటుందన్నారు. హాయినిచ్చే నీడతో పాటు, అందమైన పూలు, ఫలసాయంతో మానవ జాతి మనుగడకు వృక్షాలు ఎంతో మేలు చేస్తాయన్నారు. కాలుష్యానికి విరుగుడుతో పాటు ఆరోగ్యానికి తోడు వృక్షాలేనన్నారు. గత కొన్నేళ్లుగా చెట్లను వివిధ రకాల అవసరాల పేరుతో విచ్చలవిడిగా కొట్టేయడంతో వాయుకాలుష్యం పెరిగిందన్నారు. కాలుష్య రక్కసి కారణంగా అనారోగ్య సమస్యలూ వెంటాడుతున్నాయన్నారు. కాలుష్య నివారణకు మహాకూటమి ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ మహత్తర కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రతి పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో, రోడ్లకు ఇరువైపులా మొక్కల్ని నాటాలని.. వాటిని నాటి వదిలేయకుండా వాటిని పెంచే బాధ్యత కూడా ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. పచ్చదనం పెరిగితే రాష్ట్రం ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. కాలుష్య కోరల్లో నుంచి బయటపడొచ్చన్నారు. వృక్షో...రక్షితి రక్షితః అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్యాంజలి హైస్కూల్లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వించీపేట,వన్ టౌన్ లో గల శ్రీవిద్యాంజలి హైస్కూల్లో తెలుగు భాషా దినోత్సవం వేడుకలు గురువారం ఘనంగా జరిగినట్లుగా ప్రిన్సిపాల్ పుప్పాల తెలియజేశారు. తెలుగు భాషా పితా మహులు శ్రీ గిడుగు రామమూర్తి పంతులు జన్మ దినోత్సవం పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కె. బి ఎన్. కళాశాల ఆంధ్రోపన్యాసకులు జె. వి.చలపతి రావు హాజరైనారు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి తెలుగు భాష ప్రాముఖ్యత గురించి, తెలుగు భాష అమ్మ భాష అని అలాగే తెలుగు భాష యొక్క చరిత్ర గురించి తెలుగు కవితల్లో ఉండేటటువంటి గొప్పతనం గురించి పిల్లలకి చక్కగా వివరించారు. తెలుగు నేర్చుకుంటే అన్ని భాషలు సులభంగా నేర్చుకోవచ్చని వారు సూచించారు. ఈ సందర్భంగా ఆయన తెలుగు భాషలో కవితల్ని పిల్లలకి చదివి చక్కగా పాడి వినిపించారు. ఈ సందర్భంగా చలపతి రావుని విద్యాంజలి ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారు. అలాగే నాగమణి ని , ప్రసన్న కుమారిని,ఉషారాణి ని ఘనంగా సత్కరించ సత్కరించారు. కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయురాలు కె .జ్యోత్న తెలుగు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుధీర్ కుమార్ , డివిజన్ ప్రెసిడెంట్ బాబురావు , షాలిని, ఖమర్ జహాన్ ,ప్రసన్న తదితర ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి పిలుపు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బిజెపి ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో భవానిపురం ఎన్డీయే కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఏర్పాటుచేసిన వనమహోత్సవ కార్యక్రమంలో పురందరేశ్వరి పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పురందరేశ్వరి మాట్లాడుతూ సమస్త ప్రాణుల జీవన మనుగడకు చెట్లే ఆధారం అన్నారు. భవిష్యత్ తరాలకు ఇబ్బందులు రాకుండా ప్రతి మనిషి ఒక మొక్క నాటడంతో పాటు మొక్కలను సంరక్షిస్తూ పెంపకాల బాధ్యతలను తీసుకోవాలన్నారు. వనమహోత్సవాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని కార్యక్రమంలో విధిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రంగుల గోపి శ్రీనివాస్, రాష్ట్ర ఇన్చార్జ్ కొసరాజు,ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, మైనారిటీ మోర్చా షేక్ బాజీ, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి లో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం....



**రాజవొమ్మంగి,ఆగస్టు 30,(వార్తప్రభప్రతినిధి ):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం అంబేత్కర్ నగర్ యమ్ పి యు పి పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమం అటవీశాఖ సిబ్బంది నిర్వహించినారు. రాజవొమ్మంగి ఫారెస్ట్ రేంజర్ మడకం అబ్బాయి దొర ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి ప్రతి ఇంట్లో, ఊర్లో,వీధిలో మొక్కలు పెంచడం ముఖ్యమని. అధిక సంఖ్యలో మొక్కలు నాటడం వనమహోత్సవం అని ఈ వన మహోత్సవాన్ని 1950లో మొదలుపెట్టారని మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన గాలిని నీటిని పొందవచ్చని ప్రతి సంవత్సరం మొక్కలు నాటమని ఫారెస్ట్ రేంజ్ మడకం అబ్బాయి దొర ప్రసంగించారు.. ఈ కార్యక్రమంలో రైటర్ మధు, హెచ్ ఎమ్ ఝూన్సీ రాణి, స్కూల్ ఛైర్మెన్ దోర యఫ్ ఎస్ ఓ రాము యఫ్ బి ఓ ప్రసాద్ అనంద్ పాల్గొన్నారు

## ఆడబిడ్డ తల్లిగా నన్ను భయాందోళనకు గురిచేసింది-షర్మిల



**విజయవాడ ఆగస్టు 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గుడ్లవల్లేరు ఘటన తనను తీవ్ర భయాందోళనకు గురిచేసిందని ఎపిసిసి చీఫ్ షర్మిల అన్నారు. ఉన్నతచదువుల కోసం ఆడపిల్లలను కాలేజీలకు పంపితే వారి మాన ప్రాణాలకు రక్షణ లేదనడానికి ఈ ఘటనే నిదర్శనమని విమర్శించారు. ఫాస్ట్రాక్ విచారణ జరిపిమరోసారి ఇలాంటి అఘాయిత్యానికి ఒడిగట్టాలంటే భయపడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాత్రూమ్ వీడియోలు బ్లాక్ చేయాలన్నారు. విద్యార్థినుల పక్షాన పోరాటం చేస్తామన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని విజయవంతం చేయండి

### - ఈ నెల 31వ తేదీనే పూర్తిస్థాయిలో పంపిణీకి కృషి చేయండి - జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



**విజయవాడ ఆగస్టు 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రతి నెలా ఒకటో తేదీన పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని ఒకరోజు ముందుగానే ఈనెల 31వ తేదీన శనివారం ఉదయం ఆరు గంటలకు ప్రారంభించి, ఒక్కరోజులోనే పూర్తిస్థాయిలో పంపిణీకి కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం డీఆర్డీఏ అధికారులు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే ఈనెల 31వ తేదీనే పంపిణీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అధికారులు సమన్వయంతో వ్యవహరించి పెన్షన్ల పంపిణీని సజావుగా నిర్వహించాలన్నారు. జిల్లాలో 2,33,501 పెన్షన్లకు సంబంధించి రూ. 98.58 కోట్ల మేర పంపిణీకి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇళ్ల వద్దకు పెన్షన్ల పంపిణీకి ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొంటారని వివరించారు. పెన్షన్ల పంపిణీ జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు పర్యవేక్షించి, పంపిణీ సాఫీగా సాగేలా చూడాలని కలెక్టర్ సృజన ఆదేశించారు. టెలీకాన్ఫరెన్స్‌లో డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు ఆర్‌బీఐ క్విజ్ పోటీలు

### - సద్వినియోగం చేసుకోవాలి- కలెక్టర్ డా. జి.సృజన



**విజయవాడ, ఆగస్టు 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆర్‌బీఐ నిర్వహించే క్విజ్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి 90 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా డిగ్రీ విద్యార్థులకు క్విజ్ పోటీలకు శ్రీకారం చుట్టింది. ఇందుకు సంబంధించిన గోడ పత్రికను కలెక్టర్ డా. జి.సృజన.. జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా తదితరులతో కలిసి శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ క్విజ్ పోటీలకు ప్రతి కళాశాల నుంచి ఎంతమందైనా టీమ్‌గా రిజిస్టర్ చేసుకోవచ్చు. ఒక బృందానికి కనీసం ఇద్దరుండాలి. సెప్టెంబర్ 17వ తేదీలోగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆన్‌లైన్, రాష్ట్రస్థాయి, జోనల్, తుది రౌండ్‌లు ఉంటాయన్నారు. విజేతలకు వివిధ స్థాయిల్లో రూ. లక్ష నుంచి రూ. 10 లక్షల వరకు నగదు బహుమతులుంటాయని లీడ్ బ్యాంక్ మేనేజర్ కె.ప్రియాంక తెలిపారు. కార్యక్రమంలో ఎల్‌డీఎం కె.ప్రియాంక, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీటీసీ ఎం.పురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నీరు చెట్టు బకాయిలు త్వరగా రైతులకు చెల్లించేలా కార్యాచరణ ప్రణాళిక

### - విజయవాడలో సమీక్ష నిర్వహించిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల,జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల



**అమరావతి, ఆగస్టు 30 (వార్తా ప్రభ)** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారి ఆదేశాల మేరకు విజయవాడ ఎంజీ రోడ్డు లోని పంచాయతీరాజ్ అతిథిగృహంలో ఈరోజు ఉదయం ఎన్డీఏ గవర్నమెంట్ అధికారుల్లోకి వచ్చిన తర్వాత నీరు చెట్టు పెండింగ్ బిల్లులకు ఓట్ ఆన్ బడ్జెట్లో కేటాయించిన రూ.256 కోట్లు త్వరగా జమ అవ్వటానికి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి వర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు,రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్, జాతీయ టీడీపీ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ తదితరులు జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి జి.సాయి ప్రసాద్,ఇంజనీరింగ్ చీఫ్ ఎం.వెంకటేశ్వరరావు,చీఫ్ ఇంజనీర్ వై. శ్రీనివాస్ తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నీరు చెట్టు పెండింగ్ బిల్లుల ఫిర్యాదుల విభాగం బాధ్యులు,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, సభ్యులు చెన్నుపాటి శ్రీధర్, కవులూరు రాజా చంద్రమౌళి తదితరులు ఈ పెండింగ్ బిల్లు చెల్లింపులకు సంబంధించి పూర్తి వివరాలతో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు వినతి పత్రం సమర్పించారు. ఇదే విషయమై ఈరోజు సాయంత్రం విజయవాడలోని సాగునీటి వినియోగదారుల సంగాల సమాఖ్య రాష్ట్ర కార్యాలయం నుంచి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... ఎన్.డి.ఏ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం 2014-2019 మధ్యకాలంలో చేసిన నీరు చెట్టు పనుల కోర్టు కేసులకు సంబంధించి పెండింగ్ బిల్లులు రూ.427 కోట్ల రూపాయలు ఉండగా దీనిమీద రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి దశాదిశా నిర్దేశంతో ఓట్ ఆన్ అకౌంట్ ద్వారా ఆగస్టు 1 నుంచి నవంబర్ 30 వరకు బిల్లులు చెల్లించటానికి రూ.256 కోట్లు కేటాయించారని ఇప్పటివరకు రూ.46 కోట్లు మాత్రమే రైతులు ఖాతాలో జమఅవగా ప్రస్తుతం జలవనరుల శాఖలో కంప్యూటరీకరణ,డిజిటలైజేషన్ వలన పెండింగ్ బిల్లులు అప్లోడ్ చేయడం ఆలస్యం జరుగుతుందని ఈ విషయాన్ని ఇరువురు మంత్రుల దృష్టికి తీసుకురాగా వారు వెంటనే జల వనరుల శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసి మిగిలిన చెల్లింపులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఫెడరేషన్ కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి,రాష్ట్ర ఉపాధి హామీ మండలి మాజీ సభ్యులు పోతుగంటి పీరయ్య,మొవ్వ సుభాషిని తదితరులు పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో రాష్ట్ర టీ డీ పీ ఫిర్యాదుల విభాగం సభ్యులు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను దూశాలువాతో ఘనంగా సత్కరించి పుష్ప గుచ్ఛం అందచేశారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వనమహోత్సవం కార్యక్రమం.



**కైకలూరు ఆగస్టు 30 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం,కైకలూరు మండలం,కైకలూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాలతో కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో " వన మహోత్సవం " కార్యక్రమంలో భాగంగా మొక్క నాటి నీరు పోసిన తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,యమ్.పి.డి.ఓ యన్. ఉమామహేశ్వరరావు,సూపర్ డెంట్ యలమంచిలి ప్రకాష్ యు.వో.పి.ఆర్డీ వి.రవిశంకర్,ఆచవరం పంచాయతీ కార్యదర్శి యమ్.రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గుడ్‌న్యూస్

### వరుసగా 3రోజులు హాలీడేస్- సెప్టెంబర్‌లో పాఠశాలలకు భారీగా సెలవులు!

**విజయవాడ, ఆగస్టు 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్కూల్ విద్యార్థులకు ఇది ఎగిరి గంతేసే అంత పెద్ద శుభవార్త! ఎందుకంటే.. ఈ సెప్టెంబర్? నెలలో భారీగా సెలవు రోజులు ఉన్నాయి. సెప్టెంబర్ నెలలో ఏ రోజున పాఠశాలలు మూసి ఉంటాయో ఇప్పుడు చూద్దాం. సాధారణంగానే స్కూల్? పిల్లలకు ప్రతి ఆదివారం, కొంతమందికి రెండో శనివారం సెలవు ఉంటుంది. ఈ విషయం మనందరికీ తెలిసిందే! ఇంకా అధిక వర్షాలు, బంద్?ల? వంటి కొన్ని కారణాల వల్ల కూడా పాఠశాలలు? మూసి ఉంటాయి. అలాగే ముఖ్యమైన పండగల సందర్భంగా కూడా దేశవ్యాప్తంగా విద్యా సంస్థలకు సెలవులు ప్రకటిస్తారు. ఇదిలా ఉంటే.. ఈ సెప్టెంబర్? నెల పిల్లలకు ఒక శుభవార్త తీసుకొస్తుందనే చెప్పవచ్చు. ఎందుకంటే.. ఈ నెలలో వివిధ పండగలు, పర్వ దినాల సందర్భంగా స్కూల్స్?కు వరుసగా సెలవులు వచ్చాయి. మరి ఇంకెందుకు ఆలస్యం ఏ రోజున స్కూల్స్? మూసి ఉంటాయో ఇప్పుడు చూద్దాం. ఈ సెప్టెంబర్? నెలలోనే అనగానే అందరికీ ఇష్టమైన వినాయక చవితి వస్తుంది. ఈ పండగ కోసం చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఎంతగానో ఎదురు చూస్తుంటారు. వయసుతో బేధం లేకుండా అందరూ ఎంతో ఆనందంతో వినాయక చవితి, నిమజ్జనం ఉత్సవాలను జరుపుకొంటారు. అయితే ఈ సెప్టెంబర్? నెలలో వినాయక చవితి పండగ 7వ తేదీ శనివారం రోజున జరుపుకోనున్నారు. మరుసటి రోజు ఆదివారం కావడంతో సెప్టెంబర్? 8వ తేదీ కూడా పాఠశాలలకు సెలవు దినం. వరుసగా రెండు రోజులు కలిసి రావడం వల్ల పిల్లలకు ఎగిరి గంతేస్తున్నారు.

**వరుసగా మూడు రోజులు సెలవులు** ఈ నెలలో వరుసగా మూడు రోజులపాటు స్కూల్స్? బంద్? ఉండనున్నాయి. అది ఎప్పుడంటే.. సెప్టెంబర్ 14వ తేదీ రెండో శనివారం కారణంగా పాఠశాలలకు సెలవు. ఆ తర్వాత సెప్టెంబర్? 15వ తేదీ ఆదివారం కావడంతో పాఠశాలలకు హాలీ డే. ఇక సెప్టెంబర్? 16వ తేదీ అంటే సోమవారం రోజున మిలాద్-ఉన్-నబీ లేదా ఈద్-ఇ మిలాద్ (ప్రవక్త మొహమ్మద్ పుట్టినరోజు) సందర్భంగా పాఠశాలలకు సెలవు ఉంటుంది. ఇలా స్కూల్స్?కు వరుసగా మూడు రోజులు సెలవులు ఉండడం.. ఇంకా ఇదే సమయంలో వినాయక చవితి ఉత్సవాలు కలిసి రావడం పిల్లలకు మరొక గుడ్‌న్యూస్‌గా చెప్పుకోవచ్చు.

## జిల్లాలకు ప్రత్యేక అధికారుల నియామకం

### - ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

- జిల్లాల్లో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది.
- రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాలకు 26 మంది ఐఏఎస్‌లను నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

**అమరావతి, ఆగస్టు 30 (వార్తా ప్రభ)** జిల్లాల్లో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 26 జిల్లాలకు 26 మంది ఐఏఎస్ అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సంబంధిత హెచ్ఓడీలు, ఆయా జిల్లాల యంత్రాంగంతో సమన్వయం చేసుకుని ప్రభుత్వ కార్యక్రమాల్ని, పథకాల అమలును పర్యవేక్షించాలని ప్రభుత్వం ఆదేశాల్లో పేర్కొంది.

**నియమితులైన అధికారులు వీరే...**ఎన్టీఆర్ జిల్లా - జయలక్ష్మి, ఏలూరు - శశిభూషణ్, అనంత - కాంతిలాల్ దండే, విశాఖ - సౌరభ్ గౌర్, పార్వతీపురం మన్యం - కోన శశిధర్, పశ్చిమగోదావరి - బాబు.ఏ, సత్యసాయి జిల్లా - యువరాజ్, చిత్తూరు - ఎం ఎం నాయక్, కర్నూలు - హర్షవర్ధన్, నంద్యాల - పోలా భాస్కర్, శ్రీకాకుళం - ప్రవీణ్ కుమార్, బాపట్ల - ఎంవీ శేషగిరి బాబు, అల్లూరి జిల్లా - కన్నబాబు, తిరుపతి - సత్యనారాయణ, విజయనగరం - వినయ్ చంద్, అన్నమయ్య - సూర్య కుమారి, పల్నాడు - రేఖారాణి, కాకినాడ - వీర పాండియన్, నెల్లూరు - హరికిరణ్, అనకాపల్లి - చెరుకూరి శ్రీధర్, ప్రకాశం - గంధం చంద్రుడు, కడప - కేవీఎన్ చక్రధర్ బాబు, తూర్పుగోదావరి - హరి నారాయణ, కోనసీమ - లత్కర్ శ్రీకేష్ బాలాజీరావు, కృష్ణా - విజయరామరాజు, గుంటూరు - మల్లికార్జున నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# దెయ్యాల చుట్టూ రష్మిక..



సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తెలుగు, హిందీ భాషలలో వరుస సినిమాలతో దూసుకుపోతోంది. నెక్స్ట్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో నటించిన పుష్ప ది రూల్ మూవీ డిసెంబర్ 6న ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. అదే రోజు హిందీలో ఛత్రపతి శివాజీ కథతో తెరకెక్కిన చావా మూవీ ప్రేక్షకుల ముందుకి వస్తోంది. హిందీలో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. యానిమల్ మూవీతో వచ్చిన క్రేజ్ రష్మిక మందనని పాన్ ఇండియా స్టార్ గా మార్చేసింది. అందుకే ఓ వైపు స్టార్ హీరోల సినిమాలలో అవకాశాలు అందుకుంటూనే మరో వైపు ఫిమేల్ సెంట్రిక్ సినిమా ఛాన్స్ లు కూడా రష్మిక సొంతం చేసుకుంటుంది. పుష్ప 2, చావా సినిమాలు రిలీజ్ కి రెడీ అవుతూ ఉండగా రష్మిక మందన లీడ్ రోల్ లో మరో మూడు సినిమాలు షూటింగ్ దశలో ఉన్నాయి. అందులో ధనుష్, శేఖర్ కమ్ముల కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న కుబేర ఒకటి. ఈ చిత్రం పాన్ ఇండియా ప్రాజెక్ట్ గానే రెడీ అవుతోంది. అలాగే రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ది గర్ల్ ఫ్రెండ్ అనే ఫిమేల్ సెంట్రిక్ మూవీ ఒకటి సిద్ధం అవుతోంది. ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. ఇదిలా ఉంటే హిందీలో ఇప్పుడు ఓ హర్రర్ జోనర్ సినిమాలో రష్మిక నటించబోతోందంట. ఈ మూవీ షూటింగ్ త్వరలో ప్రారంభం కాబోతోంది. ఈ మధ్యకాలంలో బాలీవుడ్ లో హర్రర్ జోనర్ సినిమాలకి మంచి ఆదరణ వస్తోన్న నేపథ్యంలో రష్మిక మందన నటించబోయే సినిమా పైన కూడా హైప్ క్రియేట్ అయ్యింది. వాంపైర్స్ ఆఫ్ విజయనగర టైటిల్ తో ఈ హర్రర్ మూవీ తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. రాజ్ కుమార్ రావు ఈ చిత్రంలో హీరోగా నటించబోతున్నాడు. ఇప్పటికే స్త్రీ2తో రాజ్ కుమార్ రావు సాలిడ్ సక్సెస్ అందుకున్నాడు. ఇదిలా ఉంటే ఈ మూవీ కథాంశం హంపీ విజయనగరం బ్యాక్ డ్రాప్ లో ఉంటుందంట. ఆదిత్య సర్పోద్దర్ దర్శకత్వంలోనే ఈ మూవీ తెరకెక్కనుందని తెలుస్తోంది. ఆదిత్య సర్పోద్దర్ ఈ ఏడాది ముంజ్యు సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. ఇప్పుడు రష్మిక మందనతో ఏకంగా వాంపైర్స్ తో భయపెట్టడానికి సిద్ధం అవుతున్నాడంట 14వ శతాబ్దంలో ఈ కథ స్టార్ట్ అయ్యి ప్రెజెంట్ వరకు ఉంటుందంట. డిఫరెంట్ టైం లైన్స్ లో ఈ సినిమా కథాంశం చెప్పబోతున్నారని అర్ధమవుతోంది. సినిమాలో ఆత్మలు దెయ్యాల హడావుడి గట్టిగానే ఉంటుందని టాక్. భారీ బడ్జెట్ తో డిఫరెంట్ కాన్సెప్ట్ తో ఈ మూవీ తెరకెక్కుతోన్నట్లు తెలుస్తోంది. మరి ఈ సినిమాలో రష్మిక దెయ్యంగా కనిపిస్తుందా లేదంటే రెగ్యులర్ పాత్రలో

# ఇన్నాళ్ళకు సూర్యతో ఆ స్టార్ హీరోయిన్



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటించిన కంగువా మూవీ అక్టోబర్ 10న వరల్డ్ వైడ్ గా ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. భారీ అంచనాల మధ్య ఈ చిత్రం రిలీజ్ అవుతోంది. మూవీలో సూర్య ట్రైబల్ వారియర్ గా నటించారు. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకొచ్చిన ట్రైలర్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేసింది. ఇదిలా ఉంటే ప్రస్తుతం సూర్య కార్తిక్ సుబ్బరాజు దర్శకత్వంలో మూవీ చేస్తున్నారు. సూర్య44 అనే వర్కింగ్ టైటిల్ తో ఈ సినిమా తెరకెక్కుతోంది. ప్రస్తుతం మూవీ షూటింగ్ దశలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో సూర్యకి జోడీగా పూజా హెగ్డే నటిస్తోంది. గత కొంతకాలంగా వరుస ఫ్లాప్ లతో ఉన్న పూజా హెగ్డే ఈ చిత్రంపై చాలా హోప్స్ పెట్టుకుంది. కార్తిక్ సుబ్బరాజుకి కోలీవుడ్ లో సక్సెస్ రేట్ ఎక్కువగానే ఉంది. గత ఏడాది విడుదలైన జిగర్తాండ డబుల్ ఎక్స్ మూవీ కోలీవుడ్ లో హిట్ అయ్యింది. కానీ తెలుగులో అంతగా ప్రేక్షకులకి కనెక్ట్ కాలేదు. అయితే సూర్య44 చిత్రాన్ని మాత్రం కార్తిక్ యూనివర్సల్ కాన్సెప్ట్ తోనే చేస్తున్నారంట. ఈ సినిమా కోసం ఇతర భాషల నటీనటులని కూడా తీసుకుంటున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో సీనియర్ స్టార్ హీరోయిన్ శ్రియా శరణ్ ని ఐటెం సాంగ్ కోసం కార్తిక్ సుబ్బరాజు ఎంపిక చేసారంట. ప్రస్తుతం శ్రియా శరణ్ ఎక్కువగా క్యారెక్టర్ ఆర్టిస్ట్ రోల్స్ చేస్తోంది. ఫీమేల్ సెంట్రిక్ కథలలో కూడా అవకాశాలు రావడం లేదు. డిజిటల్ ఎంట్రీ ఇచ్చి షోటైం అనే హిందీ వెబ్ సిరీస్ లో శ్రియా నటించింది. అయితే ఇప్పుడు ఊహించని విధంగా ఐటెం సాంగ్ చేసే ఛాన్స్ ని ఈ బ్యూటీ అందుకుంది. శ్రియా శరణ్ గత కొంతకాలంగా గ్లామర్ ఫోటోషూట్ లతో ఇన్ స్టాగ్రామ్ లో సందడి చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆమెకి గ్లామర్ టచ్ తో ఉండే ఐటెం సాంగ్ ఛాన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. సూర్య44 మూవీ పాన్ ఇండియా లెవల్ లో రిలీజ్ అవ్వనున్న నేపథ్యంలో ఇందులో ఐటెం సాంగ్ క్లిక్ అయితే మరల అవకాశాలు పెరుగుతాయని భావిస్తోంది. మరి ఈ మూవీ ఆమెకి ఏ మేరకు బ్రేక్ ఇస్తుందనేది చూడాలి.

# స్టార్ హీరోయిన్‌కి సిక్కుల బెదిరింపులు?

క్వీన్ కంగన సిక్కుల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొంటోందా?.. అంటే అవుననే తాజా సన్నివేశం చెబుతోంది. ఎమర్జెన్సీ చిత్రంలో సిక్కులను వేర్పాటు వాదులుగా చూపించారనేది వారి ప్రధాన ఆరోపణ. ఇందిరమ్మ చిత్రంలో తమను విలన్లుగా కంగన చిత్రీకరించిందని వ్యతిరేకిస్తున్నారు. కంగన ప్రాతినిధ్యం వహిస్తున్న హిమచల్ ప్రదేశ్ మండికి కూతవేటు దూరంలో ఉండే చండీఘడ్, పంజాబ్ నుంచి సిక్కులు పెద్ద ఎత్తున భాజపా నాయకురాలు కం నటి అయిన కంగనను వ్యతిరేకిస్తున్నారు. అంతేకాదు కంగన నటిస్తున్న తాజా చిత్రం ఎమర్జెన్సీ రిలీజ్ కి సిక్కు కమ్యూనిటీ అడ్డంకిగా మారింది. ఈ చిత్రం తమపై కుట్రపూరితంగా ఉద్దేశపూర్వకంగా చిత్రీకరించినది అని వారు పేర్కొంటున్నారు. దిల్లీ ఉద్యమంలో సిక్కురైతుల నిరశనలకు వ్యతిరేకంగా, భాజపా ఎన్డీయేకు అనుకూలంగా వ్యాఖ్యానించిన కంగనపై సిక్కులు చాలా కోపంగా ఉన్నారన్నది ఇప్పటికే జగమెరిగిన సత్యం. ఇలాంటి సమయంలో కంగన ఎమర్జెన్సీ రిలీజ్ చిక్కుల్లో పడటం చర్చనీయాంశమైంది. కారణం ఏదైనా కంగన నటించిన ఎమర్జెన్సీ విడుదలకు ముందే లీగల్ నోటీసు అందుకుంది.

# హైడ్రా ఏర్పాటు తో అక్రమ నిర్మాణాలదారుల గుండెల్లో రైలు పరిగెడుతున్నాయి.

## - కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్.



**కూకట్ పల్లి,ఆగస్ట్ 30 (వార్తాప్రభ):** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం భూ ఆక్రమణలపై ఉక్కుపాదం మోపడానికి ఏర్పాటు చేసిన హైడ్రా ప్రభుత్వ స్థలాలు చెరువులు కుంటలు, నాళాలు పార్కులలో అక్రమంగా ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టి ఫామ్ హౌస్ ల పేరుతో ఇంతకాలం దశాబ్దాల తరబడిగా కులుకుతూ జీవించిన సంపన్న వర్గాల నిర్మాణాలను కుప్పకూల్చడమే ధ్యేయంగా పని చేయడం అభినందనీయమని కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్ పేర్కొన్నారు..సంపన్న వర్గాలతో పెట్టుకోవడం అంటే మాటలేమీ కాదు కానీ అందుకు తగినట్లుగా ఈ సంస్థకు కమిషనర్ గా నియమించబడిన రంగనాథ్ సుమారు 3,500 మంది సిబ్బంది, పోలీసులు ఇతర అన్ని రకాల దల సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధిగా అమలు చేయడం పెత్తందారులకు బడా భూస్వామ్య పారిశ్రామికవేత్తలకు సంపన్నులకు బాధ కలిగించవచ్చు కానీ పేద వర్గాలకు ప్రజాస్వామ్య వాదులకు అసమానతలు అంతరాలు లేని దోపిడీ పీడన కానరాని వ్యవస్థ ఏర్పాటును ఆకాంక్షించే వాళ్లకు మాత్రం ఇంత కాలానికైనా ఈ వ్యవస్థ ఏర్పడినందుకు సంతోషమే అన్నారు. ముఖ్యమంత్రి ఆలోచన నుండి రూపుదిద్దుకున్నట్లు చెప్పబడుతున్నప్పటికీ ప్రభుత్వం, మంత్రివర్గం యొక్క ఉమ్మడి ఆలోచన మేరకే ఈ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు మంత్రులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెప్పడాన్ని స్వాగతించాల్సి ఉన్నదన్నారు. ముఖ్యమంత్రి చైర్మన్ గా కొనసాగే ఈ వ్యవస్థలో హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలకు సంబంధించినటువంటి మంత్రులతో పాటు డిజిపి చీఫ్ సెక్రటరీ హెచ్ఎండిఏ కమిషనర్ సభ్యులుగా ఉంటారని తెలుస్తున్నదన్నారు. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో పనిచేసే విషయంలో మాత్రం కమిషనర్ కి పూర్తి బాధ్యతలతో పాటు అధికారాన్ని కట్టబెట్టినట్లుగా ఆచరణలో మనకు తెలుస్తున్నదనీ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. గతంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం హెచ్ఎండిఏ పరిధిలో ఇలాంటి వ్యవస్థను ఏర్పాటు చేసినప్పటికీ అది ప్రారంభ దశలోనే ఆగిపోయినట్టు తెలుస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ వ్యవస్థను పాత వ్యవస్థతో జతపరచి సమగ్రంగా రూపొందించడం అంటే బలమైనటువంటి ఆధారాలతో పాటు ఉన్నతమైనటువంటి లక్ష్యాలను అందుకునే డిమాండ్ ను సాధించడమే పనిగా పెట్టుకున్నట్లు తెలిపారు. హైడ్రా పని విధానం పైన ముఖ్యమంత్రి అనేక సందర్భాలలో మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన మంత్రులు శాసనసభ్యులు నాయకులతో పాటు ప్రతిపక్షాలకు చెందిన ఎంతటి వాళ్ళయినా అక్రమంగా ఆక్రమించుకున్నటువంటి చట్టానికి వ్యతిరేకమైన నిర్మాణాలను తొలగించడంలో రాజీ పడే ప్రసక్తి లేదని ఇందులో రాజకీయాలు కానీ కక్షపూరిత చర్యలు కానీ ఉండవని, ఇది కేవలం ప్రజాప్రయోజనం రీత్యా ప్రభుత్వ ఆస్తులను కాపాడడానికి మాత్రమే గతంలో విస్మరించబడినటువంటి బాధ్యతలను తిరిగి కొనసాగించడం ద్వారా చెరువులు కుంటలను జలవనలను రక్షించడమే దీని యొక్క ఉద్దేశమని చెప్పడాన్ని మరింత విస్తృతంగా ఆలోచన చేయవలసిన అవసరం ఉందన్నారు. అక్రమ నిర్మాణాలు అని కూల్చివేతతో స్వాధీనం చేసుకుంటున్న భూములను వీలైన మేరకు వరదలు విపత్తులకు అవకాశం లేని చోట్ల ఆ మిగులు భూమిని పేద వర్గాల గృహవసతీ కోసం కేటాయించడం ద్వారా మరింత మెరుగైనటువంటి పరిస్థితులను చేరుకోవడానికి హైదరాబాద్ నగరంలో పేదలకు ఇళ్ల స్థలాల అవకాశాన్ని సుగమం చేయడానికి ఎంతో వీలుంటుందన్నారు. ఈ సందర్భంగా హైడ్రా తన పరిధిని క్షేత్రస్థాయికి గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించడం ద్వారా అలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు ఎకరాల కొద్ది అందుబాటులోకి రాగలిగే మిగులు భూములను పేద వర్గాల గృహ వ్యవసాయ అవసరాలకు కేటాయించడం ద్వారా ప్రస్తుత ప్రభుత్వము భూ వసతిని కల్పించడంలో గతంలో పాలించిన పాలకులకు భిన్నమైనటువంటి అవకాశాన్ని అందిపుచ్చుకున్నట్లు అవుతుందనీ కుమార్ యాదవ్ తెలిపారు. ప్రభుత్వానికి ప్రజల అండదండలు పుష్కలంగా ఉంటాయనీ,చరిత్రలో ఆదర్శ ప్రభుత్వంగా మిగిలిపోయే అవకాశం కూడా లేకపోలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏర్పాటుచేసిన ఈ నూతన వ్యవస్థ హైడ్రా గత జూన్ 2024 నుండి 30 ఆగస్టు 2024 వరకు సుమారు 167 కూల్చివేతలను కొనసాగించి 43.9 ఎకరాల భూమిని ప్రభుత్వానికి అప్పగించినట్లు కమిషనర్ రంగనాథ్ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం చాలా హర్షనీయమన్నారు.. అధికారిగా ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల ఆస్తులను రక్షించే సామాజిక బాధ్యతను భుజానికి ఎత్తుకున్న నేపథ్యంలో ప్రతిపక్షాలు పాలకపక్షాలు అధికారుల నుండి ఎన్ని ఒత్తిడిలు వచ్చినప్పటికీ కూడా మొక్కవోని ధైర్యంతో చేస్తున్న కృషిని అందరం స్వాగతించడంతోపాటు మన మద్దతు కొనసాగించినప్పుడు మాత్రమే ఈ అవినీతి భూతాన్ని ఆక్రమణల దురాగతాలను అంతం చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. తద్వారా పేద వర్గాలకు ఆ భూములను పంచడం ద్వారా కొంతవరకైనా పేదరిక నిర్మూలనకు అవకాశం ఉంటుంది. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల ద్వారా అందినట్లుగా భావించబడుతున్న కోటానుకోట్ల రూపాయలను ఎన్నికల సంఘం పోలీస్ లు స్వాధీనం చేసుకున్న తర్వాత ఆ డబ్బును ఎవరికి ఇచ్చింది ఎక్కడ పంపిణీ చేసింది ఎవరికి స్వాధీనం చేసిన విషయం మాత్రం ఎవరికీ తెలియదు. అదే మాదిరిగా హైడ్రా తిరిగి స్వాధీనం చేసుకున్నటువంటి ఈ భూములను ఏ లక్ష్యం కోసం వినియోగించదల్చుకున్నారు. ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసినప్పుడు ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రభుత్వం తీసుకున్నటువంటి సాహసోపేత కార్యక్రమానికి ప్రజల అండదండలు కూడా పుష్కలంగా లభిస్తాయనీ కుమార్ యాదవ్ తెలిపారు.

# ప్రజలపై భారం వేయకుండా ఆదాయం పెంపుపై దృష్టి సారించండి

**● నూతన ఆలోచనలతో కార్యాచరణ ప్రణాళికను రూపొందించండి ● రాష్ట్ర ఖజానాకు ఆదాయం పెంపుపై సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టిహా విక్రమార్క మల్లు**



**హైదరాబాద్ :ఆగస్టు 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజల పైన ఎలాంటి పన్నుల భారం పడకుండ ప్రభుత్వ అవసరాలను, ఆలోచనలను పరిగణలోకి తీసుకొని అన్ని శాఖల్లో ప్రత్యామ్నాయంగా ఆదాయం పెంపు పైన అధికారులు దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ఖజానాకు ఆదాయం పెంపు అంశంపై పలు కీలక శాఖలతో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలోహా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి నెల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఆదాయం పెంపు పైన జరిగే సమావేశానికి నూతన ఆలోచనలతో కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని రావాలని సూచించారు.హా గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజా ప్రభుత్వంలో అధికారులకుహా పూర్తి స్వేచ్ఛ ఇచ్చామన్నారు. ప్రభుత్వ ఖజానాకు ఆదాయం పెంచేందుకు మీ మీ శాఖల్లో స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకొని ఫలితాలు సాధించాలన్నారు. అందరికీ ఇసుక అందుబాటులోకి తెచ్చేందుకు ప్రధాన పట్టణాలకు సమీపంలో సబ్ యార్డులు, అసెంబ్లీ నియోజకవర్గాల్లోని మార్కెట్ యార్డుల్లో ఇసుక నిల్వలు అందుబాటులో ఉంచాలని మైనింగ్ శాఖ అధికారులకు సూచించారు.హా ఎల్ఆర్ఎస్ పథకంలో వేగం పెంచాలన్నారు.హా రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులు.. ఇప్పటివరకు సమకూరిన ఆదాయం.. ఈ ఆర్థిక సంవత్సరంలో ఎల్ఆర్ఎస్ ద్వారా ఏ మేరకు ఆదాయం అంచనా వేయవచ్చు అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో ల్యాండ్ పూలింగ్ ప్రణాళికలు, అసైన్డ్ భూములు, కోర్టు వివాదాలను సమీక్షించారు. ల్యాండ్ పూలింగ్ విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పులు పునరావృతం కావద్దని ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన ఆదాయ వనరుల్లో జీఎస్టీ ఒకటి. ఈ అంశంలో లీకేజీలను అరికట్టి ఆదాయం పెంచేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు, ఎం ఏ యు డి ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, కమర్షియల్ టాక్స్, రెవెన్యూ కమిషనర్ ఎస్.ఎం ఏ రిజ్వీ, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ , రవాణా శాఖ కమిషనర్ బుద్ధ ప్రకాష్, హౌసింగ్ స్పెషల్ సెక్రెటరీ గౌతం, మైనింగ్ శాఖ సెక్రెటరీ సురేంద్రమోహన్, డైరెక్టర్ సుశీల్, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎ.రేవంత్ రెడ్డికి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అర్చకుల ఆశీర్వచనం



**హైదరాబాద్ ఆగస్టు 30 :(వార్తా ప్రభ ప్రతినిధి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కి ఆశీర్వచనం అందించారు. ఆలయ అభివృద్ధి పనుల కోసం రూ. 50 కోట్లు కేటాయించినందుకు విప్ ఆది శ్రీనివాస్, ఆలయ అర్చకులు, అధికారులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయ విస్తరణ ప్రణాళికలు, నమూనాపై శృంగేరి పీఠం అనుమతి తీసుకోవలసి ఉందని వివరించగా, వెంటనే అనుమతి తీసుకుని అందుకు సంబంధించిన పనులను చేపట్టాల్సిందిగా ముఖ్యమంత్రి చెప్పారు. సీఎంను కలిసిన వారిలో వేములవాడ రాజన్న ఆలయ ఈవో వినోద్, స్థపతి వల్లినాయగం, ఈఈ రాజేష్, డీఈఈ రఘునందన్, ఆలయ ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ, ఇతర ముఖ్యులు ఉన్నారు.


# ఎమ్మెల్యే యార్లగడ్డ చొరవతో గన్నవరం - అగిరిపల్లి రోడ్డుకు మోక్షం

**● గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు**



**గన్నవరం ఆగస్టు 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజల అసౌకర్యాన్ని గుర్తించి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో బిబి.గూడెం – తోటపల్లి రోడ్డు కి మోక్షం లభించింది. ఈ రోడ్డు పై ప్రయాణించెందుకు ప్రజలు పడుతున్న ఇబ్బందులు గమనించిన గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ రహదారి కాంట్రాక్టర్ తో మాట్లాడి రూ.20 లక్షల వ్యయం తో ఈ రహదారి కి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని కోరారు. శుక్రవారం ఉదయం మరమత్తు పనులకు ఎంఎల్ఏ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గతంలో రూ.29 కోట్లు ఈ రోడ్డు నిర్మాణానికి మంజూరు అయ్యాయని అన్నారు . బిబి గూడెం ఫ్లై ఓవర్ నుండి తోటపల్లి వరకు 9 .4 కిమీ మేర ఆర్అండ్ బి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందనీ చెప్పారు .కొంత మేర పనులు చేసినప్పటికీ కాంట్రాక్టర్ యలమంచిలి వెంకటరత్నం కు వైసిపి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. దింతో ఆయన పనులు ఆపేసారని చెప్పారు. ప్రజల ఇబ్బందుల్ని గుర్తించిన తాను కాంట్రాక్టర్ తో చర్చలు జరిపి నిధులు మంజూరు చేయిస్తానని స్పష్టమైన హామీ ఇవ్వటంతో తనపై నమ్మకం ఉంచి రోడ్డు నిర్మాణానికి ముందుకు వచ్చారని అన్నారు. ఈ రోడ్డు లో రెండు కిలోమీటర్లు నూజివీడు పరిధిలో ఉంటుందని, మిగతా 7 కిలోమీటర్లు గన్నవరం నియోజకవర్గ పరిధికి వస్తుందన్నారు. తనపై. నమ్మకం తో రూ.20 లక్షల వ్యయంతో ప్రస్తుతం రోడ్డు మరమత్తులు చేసేందుకు కాంట్రాక్టర్ యలమంచిలి వెంకటరత్నం ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. రాబోయే కాలంలో నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేసారు. రోడ్ల అభివృద్ధికి సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారని వెల్లడించారు. మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు 260 మంది పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారని కానీ వారికీ సెంటు స్థలం కూడా ఇవ్వలేని స్థితికి గత వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. 1000 ఎకరాలకు పైగా భూములునిస్తే పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని, అది తన పనితీరుకు నిదర్శనమన్నారు. రాబోయే కాలంలో గన్నవరం దశ –దిశ మారుస్తానని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు దొంతు చిన్నా, మండవ లక్ష్మి, మేడేపల్లి రమ, బోయపాటి బుల్లియ్య, నల్లబాబు, పడమట పాండురంగారావు, యనమదల సతీష్, పాలడుగు నాని, ఎర్రయ్య పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. రహదారి మరమత్తు పనులను ప్రారంభించేందుకు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే యార్లగడ్డ కు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద ఎమ్మెల్యే మొక్కలు నాటారు.

# నా భార్య ప్రియాంక గాంధీకి ఆల్ ది బెస్ట్ - రాబర్ట్ వాద్రా



**హైదరాబాద్ ఆగస్టు 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నగరానికి చేరుకున్న సగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఐటీసీ కోహినూర్ హోటల్‌లో రాబర్ట్ వాద్రా మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో నేను పవర్ సెంటర్ కావడం భవిష్యత్ నిర్ణయిస్తుందన్నారు. నా భార్య ప్రియాంక వయనాడ్ నుండి పోటీ చేయబోతున్నందుకు సంతోషంగా ఉంది. నా భార్యకు ఆల్ ది బెస్ట్ అని చెప్పారు. దేశంలో మహిళల భద్రత ప్రధాన సమస్యగా మారింది. నా భార్య, నా కూతురు భద్రత విషయంలో అప్పుడప్పుడు ఆందోళనగా అనిపిస్తుంది. భూమిపై నడవాలంటే నా భార్య, కూతురితో సహా దేశంలోని మహిళలందరూ భద్రతగా ఫీల్ అయ్యే రోజు రావాలి. మహిళలు భద్రంగా ఉండాలంటే వారితో ఎలా ప్రవర్తించాలో ఇంట్లో నేర్పాలని రాబర్ట్ వాద్రా సూచించారు. రాహుల్ గాంధీ, నేను ఒకే విషయాన్ని మాట్లాడుతున్నాం. దేశంలోని సమస్యలను నేను, రాహుల్ ఒకే కోణంలో చూస్తున్నాం. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. మరో ఐదేళ్ల తర్వాత ప్రజలు మార్పు చూస్తారు. నేను ఆధ్యాత్మిక భావనతోనే హైదరాబాద్ వచ్చాను. అనాథాశ్రమాలు, వికలాంగులను కలవడానికి హైదరాబాద్ వచ్చాను. అలాగే కొన్ని ప్రార్థనా మందిరాలకు కూడా వెళ్తానని రాబర్ట్ వాద్రా తెలిపారు.

# వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ముదినేపల్లి ఎంపీపీ రామిశెట్టి.



**ముదినేపల్లి ఆగస్టు 30 (వార్తా ప్రభ)** నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలని మండల పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి మొక్కలను నాటాలన్నారు. వాతావరణ సమతౌల్యతను కాపాడి భావితరాలకు కాలుష్య రహిత నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరు పాటు పాడాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ, పరిసరాల సుందరీకరణ మొక్కలను నాటి సంరక్షించడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు ఈ కార్యక్రమం లో, డి ఎల్ పి ఓ పూర్ణ చంద్రశేఖర్, ఎంపీడీవో మల్లేశ్వరి, ఏవోరమణబాబు, ఎమ్మార్వో, ఎంఈఓ, కుటమి నాయకులు వీరమళ్ళు నరసింహారావు, వైస్ ఎంపీపీ రాచురి రాధ గణేష్, పెయ్యేరు వైస్ సర్పంచ్ దివి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం అంటే ఇదే కదా..!

- ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విద్యార్థుల దాతృత్వం
- దివ్యాంగ విద్యార్థులకు స్నాక్స్ అందజేత
- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, ఫ్రూట్స్, దుప్పట్లు పంపిణీ చేసిన విద్యార్థులు





**మైలవరం,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విద్యార్థులు తమ దాతృత్వం చాటుకున్నారు.దివ్యాంగ పిల్లలకు, సర్కార్ ఆసుపత్రిలో జ్వరంతో బెడ్ పై ఉన్న రోగుల పట్ల మానవత్వం చూపిం చారు.జాతీయ సేవా పథకం కార్యక్రమం లో భాగంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం మైలవరం టౌన్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో భవిత సెంటర్ లోని దివ్యాంగ విద్యార్థిని,విద్యార్థులకు కళాశాల ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ అండ్ డేటా సైన్స్ (AI&DS) విద్యార్థిని, విద్యార్థులు పలక, బలపం, పెన్ను , పుస్తకలతో పాటు స్నాక్స్ అందజేశారు. అలాగే మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో విష జ్వరాలతో బాధపడుతు న్న రోగులకు,చంటి పిల్లల తల్లులకు దుప్పట్లు , బ్రెడ్ మరియు ఫ్రూట్స్ ను అందచేశారు.ఈ సందర్భంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి.శివ హరిప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థలు ఇలాంటి సేవా కార్యక్రమాలలో ముందుండాలని అన్నారు.దివ్యాంగ విద్యార్థులకు,ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల కోసం తమవంతు సహాయ సహకారాలు అందించిన ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విద్యార్థిని, విద్యార్థులకు, విభాగాధిపతి డా.ఒ.రమాదేవి ని, ఎన్.ఎస్.ఎస్ ఇన్ ఛార్జ్ వి.చంద్ర కుమా ర్, ఎన్ .ఎస్.ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి.శివ హరిప్రసాద్ లను కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.అప్పారావు అభినందించారు.మానవత్వం అంటే ఇదే కదా అని ప్రశంసించారు. రోగులకు దుప్పట్లు , బ్రెడ్ మరియు ఫ్రూట్స్ అందజేసిన ఎల్ బి ఆర్ సి ఇ వారికి ఆసుపత్రి సూపరింటెండెంట్ కృతజ్ఞత లు తెలియచేశారు.

# భావితరాల బంగారు భవిష్యత్తు కోసమే.. వన మహోత్సవం


- గుడివాడ లో వనం మనం.. మొక్కలు నాటిన టిడిపి నాయకులు..




**గుడివాడ,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణం మెయిన్ రోడ్డు లోని మున్సిపల్ పార్కులో గుడివాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో వనం.. మనం. కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ బాలమురళీకృష్ణ పలువురు పెద్దలు పార్కు ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం హరితాంధ్ర కోసం అడిగేద్దాం అంటూ మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు.. మున్సిపల్ సిబ్బంది మరియు పార్టీ నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఊరువాడ అందరూ వనమహోత్స వంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారని అన్నారు. వనం మనం కార్యక్రమం ప్రతి ఇంటి పండగల నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. నేడు మనం నాటే మొక్కలు ద్వారా భావితరాలకు మంచి పర్యావరణం లభించి, వారి బంగారు భవితకు బాటలు వేసినట్లు అవుతుందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు కంచర్ల సుధాకర్, పంద్రాజు సాంబయ్య, జగన్, సయ్యద్ జబిన్, కామేపల్లి తులసి బాబు, మున్సిపల్ ఎం ఈ. విజయదుర్గ, డి ఈ ప్రవీణ్, ఏ ఈ తేజస్విని, పలువురు మున్సిపల్ సిబ్బంది, టిడిపి జనసేన పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్ ఆధ్వర్యంలో.. :** శుక్రవారం నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్ ఆధ్వర్యంలో వృక్షో రక్షతి రక్షితః పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రతిష్టాత్మక తీసుకున్న వనం మనం -వన మహోత్సవం సందర్భంగా.. స్థానిక బైపాస్ రోడ్ లోని మదరస ఉర్దూ పాఠశాల లోని ఆవరణలో మొక్కలు నాటడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు సయ్యద్ జబీన్ లు అలాగే ఈ కార్యక్రమంలో ఉర్దూ పాఠశాల గురువు చాంద్ రజా, నయుం, ఆతీఫ్, కంతేటి హరి బాబు, మోబిన్, కుంభం నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ సంఘటన పట్ల.. మచిలీపట్నం పార్లమెంటరీ కన్వీనర్ సూరే గాంధీ ఖండన




**గుడివాడ,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** గత అర్ధరాత్రి గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో హెడేన్ కెమెరాల తో బాలికల హాస్టల్ లో రికార్డింగ్ చేస్తున్నారు అని చెప్పి విద్యార్థిని విద్యార్థులు ధర్నా చేసినటువంటి సంఘటన పట్ల ప్రభుత్వం వెంటనే విచారణ కమిటీని ఏర్పాటు చేసి నిజాలు నెగ్గు తేల్చాలని మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) పత్రిక ప్రకటన ద్వారా కోరారు. ఎంతో నమ్మకంతో తల్లిదండ్రులు తమ పిల్లల్ని చదువు నిమిత్తం హాస్టల్లో ఉంచుతున్నారని వారి నమ్మకాన్ని ప్రభుత్వం కాపాడాలని ఎవరైతే ఈ దుశ్చర్యకు పాల్పడుతున్నారో వారు ఎంతటి వారైనా ప్రభుత్వం వెంటనే కఠిన శిక్షణ విధించాలని విద్యార్థిని విద్యార్థులకు తక్షణ న్యాయం జరగాలని కోరారు. గతంలో ప్రభుత్వాల మాదిరిగా కాకుండా వెంటనే చర్యలు చేపట్టాలని విద్యార్థినీ విద్యార్థుల ఆందోళనకి మద్దతుగా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా మరియు జిల్లా యువ మోర్చా ఏబీవీపీ నాయకులు అండగా నిలిచారని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి వెంటనే ఈ చర్యల్ని సీరియస్ గా తీసుకొని నిజాలు ప్రజల ముందు పెట్టాలని ఇందులో యాజమాన్యం తప్పుంటే వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఇలాంటి చర్యలు ముందు ముందు జరగకుండా విద్యార్థిని విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ప్రభుత్వం భరోసా కల్పించాలని కోరారు.

**కాలేజీలో జరిగిన ఘోరానికి జ్యుడీషియల్ ఎంక్వైరీ చేయాలి.. :** గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన ఘోరానికి జ్యుడీషియల్ ఎంక్వైరీ చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. మహిళా విద్యార్థిని బాత్రూంలో సీసీ కెమెరాలు పెట్టి ఫోటోలు తీసి వైరల్ చేస్తున్నారని రాత్రి నుండి మహిళా విద్యార్థులు కాలేజీ ఆవరణలో నిరసన తెలియజేశారు. కాబట్టి ఈ విషయాల మీద వాస్తవాలు విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియ చెప్పవలసిన బాధ్యత కాలేజీ యాజమాన్యం మీద ఉందని అట్లాగే దీనిమీద ఎంక్వైరీ చేసి పూర్తి విషయాలను వెలుగులో తెచ్చి మరొక కాలేజీలో ఎలాంటి సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ డిమాండ్ చేస్తుంది. దీనికి బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షించాలి. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆర్.సి.పి రెడ్డి పట్టణ కమిటీ సభ్యులు రేపాని కొండ తదితరులు పాల్గొన్నారు.

**సుమోటోగా తీసుకొని.. కాలేజీ యాజమాన్యంపై చర్యలు గైకొనాలి :** గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల వాష్ రూముల్లో రహస్య కెమెరాలు పెట్టినట్లు విద్యార్థినులు గుర్తించి ఆందోళనకు దిగినా ప్రభుత్వం పట్టించు కోకపోవడం బాధాకరమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకట లక్ష్మి విమర్శించారు. విద్యార్థినుల మాన, ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు చోద్యం చూస్తున్నారన్నారు. ఈ కేసును సుమోటోగా తీసుకోవడంతో పాటు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కృష్ణా జిల్లా ఎస్పీని ఆదేశించారు.

# మొక్కల పెంపకాన్ని బాధ్యతగా భావించాలి

- పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపైనా ఉంది
- ఊళ్లు కాంక్రీట్ జంగిల్‌గా మారిపోవడం చూస్తుంటే బాధేస్తోంది
- ప్రతి ఒక్కరూ కొన్ని మొక్కల్ని దత్తత తీసుకుని ఆదరించాలి
- నేడు మనం నాటే మొక్కలే రేపు మనల్ని కాపాడుకుంటాయి
- వన మహోత్సవ వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** రేపటి తరాలకు మనం అందించే ఏకైక ఆస్తి పర్యావరణం మాత్రమేనని, దాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ కొన్ని మొక్కల్ని దత్తత తీసుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని హైనీ స్కూల్లో నిర్వహించిన వన మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. తన చేతుల మీదుగా మొక్కలు నాటారు. విద్యార్థులకు మొక్కల పెంపకం ఆవశ్యకతను వివరించారు. పిల్లలకు మొక్కలు పంపిణీ చేసి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ఒకప్పుడు మొక్కల నాటడం దిన చర్యలా సాగితే.. ఇప్పుడు అందుకోసం ప్రత్యేక కార్యక్రమాలు చేయాల్సిన పరిస్థితి రావడం బాధాకరం అన్నారు. చెట్లు నరికేయడం ద్వారా పర్యావరణ సమతుల్యత దెబ్బతిన ప్రకృతి వైపరీత్యాలు దాపురిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో 29 శాతం వరకు పచ్చదనం ఉందని దాన్ని 50 శాతానికి పెంచే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. జిల్లాల్లోని ప్రభుత్వ స్థలాలు, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటేందుకు ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. మన ప్రాంతంలో మడ అడవుల్ని మరింతగా పెంచుకోవాలని, లేకపోతే ప్రకృతి వైపరీత్యాల నుండి కాపాడుకోలేమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

# కలుపు మందు తాగిన యువకుడు మృతి..!



**కోడూరు, ఆగష్టు 30 (వార్తాప్రభ) :** కోడూరు మండలం విశ్వనాథపల్లి గ్రామం లో కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు శుక్రవారం మృతి చెందినట్లు కోడూరు ఎస్సై పి శిరీష తెలిపారు. విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన బత్తుల నల్ల బాబు (37) చెడు వ్యసనాలకు బానిసై కుటుంబ పోషణ చెయ్యలేక బుధవారం కలుపు మందు తగాడన్నారు. వెంటనే అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం గురువారం విజయవాడ తరలించగా ప్రభుత్వ ఆసుపత్రి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.గురువారం మృతుడు అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

# బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

- ఎన్.ఆర్.ఐ టీడీపీ వారి సౌజన్యంతో నగదు అందజేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్




**మంగళగిరి (జి.కొండూరు),ఆగష్టు 30 (వార్తాప్రభ) :** రోడ్డు ప్రమాదానికి గురై బ్రెయిన్ డెడ్ అయి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న అభాగ్యుడికి స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ఆర్థిక చేయూతనం దించారు.మంగళగిరి లోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయాన్ని అందజేశారు.ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలం చెవుటూరు గ్రామానికి చెందిన తన్నీరు లక్ష్మణరావు (21) ఐదేళ్ల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై బ్రెయిన్ డెడ్ అయ్యి ఆసుపత్రిలో చికిత్స పొందాడు. ప్రస్తుతం ఇంటివద్ద మంచానికే పరిమిత మయ్యాడు.ప్రస్తుతం లక్ష్మణరావు కు వైద్య ఖర్చులు,అతని పోషణ భారం కావడంతో బాధిత కుటుంబం తెదేపా కేంద్ర కార్యాలయాన్ని ఆశ్రయించింది. దీంతో స్పందించిన టీడీపీ కి చెందిన ఎన్.ఆర్.ఐ న్యూజిలాండ్ విభాగం ప్రతునిధులు ఒక లక్షా 40 వేల రూపాయల ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబానికి ఇచ్చేందుకు ముందుకు వచ్చారు.అక్కడే ప్రజా వినతులను స్వీకరిస్తున్న,ఏపీ పరిశ్రమలు, ఆహారం, మరియు వాణిజ్య శాఖ మంత్రివర్యులు టీజీ భరత్, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ లు తెదేపా నాయకు లతో కలిసి బాధిత కుటుంబ సభ్యులు ఉప్పుతల యేసుబాబు, శివగంగలకు నగదు అందజేశారు.ఈ ఆర్థికసాయంతో పాటు పలువురు ప్రతిభ గల పేద విద్యార్థులకు కూడా ఎన్.ఆర్.ఐ టీడీపీ విభాగం సౌజన్యంతో ఆర్థిక చేయూత నందించారు.

# విద్యార్థి లోకానికి.. తాను అన్నివేళల అండగా ఉంటానని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే రాము



**గుడివాడ,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఘటనలను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఖండించారు. అమెరికా పర్యటనలో ఉన్న రాము గురువారం రాత్రి కళాశాలలో జరిగి పరిణామాలపై స్పందించారు. కళాశాలలో విద్యార్థులు చేస్తున్న ఆరోపణలపై పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టాలని ఆదేశించినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. ఈ ఘటన వెనుక ఎంతటి వారు ఉన్న ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. దయచేసి విద్యార్థులు అపోహలను నమ్మవద్దని, ఆధారాలు లేని విషయాలను ప్రచారం చేయవద్దంటూ ఎమ్మెల్యే రాము సూచించారు. ఎటువంటి వివక్షత లేకుండా గుడ్లవల్లేరు ఘటనపై దర్యాప్తు జరుగుతుందని.. విద్యార్థినీ, విద్యార్థులెవరు ఆందోళన చెందవద్దనీ.. విద్యార్థి లోకానికి తాను అన్ని వేళల అండగా ఉంటానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విద్యార్థులకు భరోసా ఇచ్చారు.

# త్రిబుల్ ఐటీ ని సందర్శించిన జేసీ పి. ధాత్రిరెడ్డి




**నూజివీడు/ఏలూరు, ఆగష్టు 30 (వార్తాప్రభ) :** జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి శుక్రవారం సాయంత్రం నూజివీడులో త్రిబుల్ ఐటీ ని సందర్శించారు. ఫుడ్ కోర్ట్, మెస్, కిచెన్, ఆహార తయారీకి వినియోగించే పదార్థాలు, వంట పాత్రలు, డైనింగ్ హాల్స్, విస్తృతంగా తనిఖీ చేశారు. ఆహార పదార్థాలు నాణ్యతను పరిశీలించారు. కిచెన్, డైనింగ్ లలో పరిశుభ్రత లేకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కిచెన్, డైనింగ్ ప్రదేశాలు తప్పనిసరిగా పరిశుభ్రంగా ఉండాలని, వండిన ఆహార పదార్థాలపై తప్పనిసరిగా మూతలు ఉండాలన్నారు. నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం, భోజనం అందించాలని వంట సిబ్బందిని ఆదేశించారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలను ఎట్టిపరిస్థితులలోనూ విద్యార్థులకు వడ్డించవద్దన్నారు. విద్యార్థినీ, విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను జేసీ అడిగి తెలుసుకున్నారు. తమకు మెస్ నుండి అందే భోజనం తినడానికి అనువుగా లేదని విద్యార్థులు జేసీ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం పరిపాలన భవనంలో కాలేజీ ఫుడ్ కమిటీ మెంబెర్స్ తో సమావేశమై మెస్ లో భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెస్ కాంట్రాక్టర్ నాణ్యమైన భోజనం పెట్టడంలేదని కమిటీ సభ్యులు జేసీ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కాలేజీ లోని ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. త్రిబుల్ ఐటీ పై పలు దినపత్రికలు, న్యూస్ చానెల్స్ లో వచ్చిన ప్రతికూల వార్తలపై పరిశీలించేందుకు త్రిబుల్ ఐటీ కి వచ్చానని, ఇక్కడ పరిశీలించిన అంశాలపై ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తానని జేసీ ధాత్రిరెడ్డి తెలియజేసారు. జేసీ వెంట ఆర్డీఓ వై. భవానీశంకరి, వైద్యాధికారి నరేంద్రకృష్ణ, కాలేజీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కారుపర్తి సుబ్బారావును పరామర్శించిన ఎమ్మెల్యే కాగిత



**పెడన,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** గూడూరు మండలం పోలవరం మాజీ సర్పంచ్ టీడీపీ నాయకుడు కారుపర్తి శ్రీనివాస్ తండ్రి సుబ్బారావును స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శుక్రవారం నాడు పరామర్శించారు. అయన ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు.వారి నివాసానికి వెళ్ళి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.

# కోడూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద సర్వసభ్య సమావేశం..!



**కోడూరు,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని 13 గ్రామ పంచాయతీలలో ఆగస్టు 23న జరిగిన గ్రామసభల్లో ప్రతిపాదించి, ఆమోదించిన ఎన్ ఆర్ జి ఎస్ పనులవివరాలను, మండల పరిషత్ సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా కోడూరు మండల పరిధిలో 66 సీసీ రోడ్లు నిర్మాణం కు,61 గోకులం షెడ్లు నిర్మించేందుకు రూ 5,20,17000 నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ నాగ రేవతి ,వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీలు గ్రామ సర్పంచులు పాల్గున్నారు.

# ఉల్లిపాలెం గ్రామంలో మొక్కలు నాటిన టీచర్స్



**కోడూరు,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం నాడు ఉల్లిపాలెం యుపి పాఠశాల వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. కాశీభొట్ల నాగభూషణం మాస్టారి ఆధ్వర్యంలో ఉల్లిపాలెం యంపి యుపి స్కూల్ హెచ్.ఎమ్. రాజనాల నీరజ టీచర్స్ రేపల్లె నాగ జయప్రద, జన్ను పావని,శివనాగమణి,పద్మజ మరియు గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు మరియు దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా విగ్రహాల వద్ద, ఉల్లిపాలెం యుపి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188